నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
2-4-2024
పేజీలు 16
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

### భీమిలిలో విచిత్ర పరిస్థితి

# గంటా వెర్సెస్ అవంతి





**భీమునిపట్నం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** ఇద్దరూ గెలిచే అభ్యర్థులే ఈసారి ఒకరు ఓడిపోతారు. ఇద్దరు అసెంబ్లీలో అడుగుపెట్టేవారు ఈసారి ఆ ఛాన్స్ ఒక్కరికే దక్కుతుంది. భీమిలిలో విచిత్ర పరిస్థితి ఎంపీగా అనుభవం ఉన్న ఇద్దరు నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకులు ఇద్దరూ మంత్రి పదవులు అనుభవించి రాజకీయ అవపోషణ పట్టిన వారు. గురువు బాగుండాలి అనుకునే శిష్యుడు. శిష్యుడు అభివృద్ధి చెందాలనుకునే గురువు. అలాంటిది ఇప్పుడు వారి మధ్య పోటీతో ఒకరు ఓటమి ఈ ఓటమి వినడానికే బాధగా ఉండే పరిస్థితి. గెలిచేది గురువా శిష్యుడా! ఓడేది శిష్యుడా గురువా!ఇంతకీ ఆ గురు శిష్యులు ఎవరా అనే కదా మీ డౌట్ అదేనండి ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావములో గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాసరావుని రాజకీయాలకు పరిచయం చేశారు.పరిచయం చేసిన గంటా శ్రీనివాసరావు అయితే రాజకీయాలకు పరిచయమైన అవంతి శ్రీనివాసరావు.అదేనండి ఇప్పుడు వారిద్దరే భీమిలిలో పోటాపోటీ నియోజకవర్గంతో సంబంధం లేదు, పోటీ చేశామా గెలిచామా ఎంపీ అయిన ఎమ్మెల్యేగా అయిన అది ఆ ఇద్దరు రాజకీయ నాయకుల చరిత్ర అలాంటిది. అయితే ఓటమి ఎరగని నాయకులు ఈసారి ఎన్నికలలో వేరువేరు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఉంటే ఇద్దరు గెలిచేవారు. అయితే ఒకే నియోజకవర్గంలో వేర్వేరు పార్టీల నుంచి మిగతా 2లో

### టీడీపీలో గుబులు!

# 'ఆశోక్' ఇలాకాలో రచ్చ..!

### ఇండిపెండెంట్లుగా పోటీచేస్తామంటూ పలువురు ప్రకటన

-విజయనగరంలో పార్లమెంట్ పరిధిలో మరీ ఎక్కువ

- తీవ్ర అసమ్మతిగా టిక్కెట్ ఆశించి బంగపడ్డ నేతలు

గొర్లె సూరిబాబు

**విజయనగరం ప్రతినిధి-మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా పార్టీలో అసమ్మతి నేతల ప్రకటనలతో గుబులు రేగుతోంది.పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి బంగపడ్డ నేతలంతా ఇండిపెండెంట్ లుగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. విజయనగరం పార్లమెంటు పరిధిలో విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం, ఎచెర్ల, చీపురుపల్లి, అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.వీటితో పాటు విజయనగరం జిల్లాలో విశాఖపట్నం పార్లమెంట్ మిగతా 2లో

# ఈ వేసవి మహాహాట్ గురూ..!

### తారెత్తించనున్న ఎండలు...!-వాతావరణ శాఖ హెచ్చరిక



విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ : ఈ వేసవిలో ఎండలు మండిపోతాయి. ఉష్ణోగ్రతలు క్రమ క్రమంగా పెరుగుతుం డడంతో ఇప్పటికే వచ్చే వేసవిని ముందే ఊహించుకుని ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ మొదటి వారం నుంచే ఎండలు మండుతాయని విశాఖ వాతావరణ శాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ నెలలో దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవనున్నాయని, వడగాల్పులు వీస్తాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహా పాత్ర సోమవారం ప్రకటించడంతో అందరి అంచనాలు ఎండలపై పడ్డాయి. ఏప్రిల్ చివరన మొదలుకొని సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు మరింత తీవ్రరూపం దాల్చనున్నాయని అంచనా వేస్తున్నారు. రాబోయే రెండున్నర నెలల్లో ఇవే పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికలకు తోడు వేసవి ఎండలు కూడా హీట్ పెంచనున్నాయి. మైదాన ప్రాంతాల్లోని చాలా ఏరియాల్లో సాధారణం కంటే అధిక వడగాల్పులు వీచే అవకాశం ఉంది. కోస్తా తీరం వెంబడి పలు ప్రాంతాల్లో 10 నుంచి 20 రోజులపాటు వేడిగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర మిగతా 2లో

### జగన్ పాలనకు

# ప్రజలంతా సిద్ధం

**ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మంత్రి ధర్మాన**



**శ్రీకాకుళం ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రజా అవసరాలు తీరుస్తూ బడుగుల బలహీనవర్గాల సంక్షేమాన్ని తారాస్థాయికి చేర్చిన జగన్మోహన్ రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్లో ఒక స్వర్ణ యుగమని అంతటి పాలనకు మిగతా 2లో

# పరుగెత్తనున్న పలాస రైళ్లు

### - ఆ రూట్లో వేగం 130కి.మీ.కు పెంపు
### -తక్షణమే అమల్లోకి అంటూ వాల్తేరు అధికారులు ఆదేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :విశాఖ పలాస రైల్వే సెక్షన్‌లో రైళ్ల వేగం పెరిగింది. ఇప్పటి వరకూ 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో నడిచే రైళ్లు ఇకపై ఆ మార్గంలో 130 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీయనున్నాయి. రైల్వే ప్రయాణ సమయాన్ని తగ్గించే లక్ష్యంతో రైల్వే శాఖ విశాఖపట్నం-పలాస మెయిన్‌లైన్‌లో సెక్షనల్ వేగాన్ని గంటకు 130 కిలోమీటర్లకు పెంచాలని నిర్ణయించింది. ఈ రైళ్ల వేగం తక్షణమే అమలులోకి వస్తుందని వాల్తేరు రైల్వే అధికారులు సోమవారం ప్రకటించారు. ఈ మార్గంలో ప్రయాణీకుల తాకిడితో పాటు సరుకు రవాణా కూడా గణనీయంగా పెరిగింది. అందుకు తగ్గట్టుగా రవాణా సదుపాయాలు లేకపోవడంతో వాల్తేరు రైల్వే దృష్టి సారించింది. అతి నెమ్మదిగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు సాగించడాన్ని ఆ ప్రాంత ప్రయాణీకులు ఎన్నో విజ్ఞప్తులు ఇచ్చారు. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలన్నీ ఫలించి సోమవారం నుంచీ రైళ్ల మిగతా 2లో

### అవ్వ తాతల పెన్షన్ పంపిణీ నిలుపుదలపై

# దుర్మార్గమైన కుట్ర చంద్రబాబుదే

### 1 తేదిన వృద్ధులకు ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబుకు...
### మేం 13 న ప్రజలే ఫూల్ ను చేస్తారు
### రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**జలుమూరు, ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :**ఒకటవ తేదిన ఉదయాన్నే తలుపుతట్టి అవ్వా తాతల కు పెన్షన్లు పంపిణీ చేసిన మిగతా 2లో

### పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో

# ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**



**విశాఖపట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది తాలూక పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఓటు మిగతా 2లో

### విశాఖ నగరాన్ని కాలుష్య

# రహితంగా తీర్చిదిద్దుదాం

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ



విశాఖపట్నం, ఏప్రిల్ 01 మేజర్‌న్యూస్: వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాను ఉపయోగించి నగరంలో కాలుష్యాన్ని అరికట్టేం దుకు, విశాఖ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేం దుకు నగర ప్రజలు సహకరించాలని జీవీ ఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. సోమ వారం ఆయన తమ క్యాంపు కార్యాలయం నుండి జివి ఎంసి మిగతా 2లో

## భీమిలిలో విచిత్ర పరిస్థితి గంటా వెర్సెస్ అవంతి

మొదటిపేజీ తరువాయి

ఇరువురు పోటీ చేయడంతో ఇప్పుడు ఒకరికి ఓటమి తప్పదు. ఇది భీమిలి నియోజకవర్గంలో ప్రస్తుత చిత్రమిది. ఇదిలా ఉంటే వైసీపీ నుంచి పోటీ చేసిన అవంతి శ్రీనివాసరావు కాస్త దూకుడు పెంచారనే చెప్పాలి. పార్టీ గురించి ఎవరైనా చెడ్డగా మాట్లాడితే పోనీలే పరవాలేదులే చూద్దాంలే చిన్న వాళ్లే కదా అలా ఆలోచించిన అవంతి శ్రీనివాసు ఇప్పుడు పార్టీపై గాని తనపై గాని ఎవరైనా విమర్శ చేస్తే తనదైన స్టైల్ లో అందర్నీ సస్పెండ్ చేసి పారేస్తున్నారు. జగన్ పథకాలు ఇచ్చారు ప్రజలు మనకు ఓట్లు వేస్తారు భయపడాల్సిన అవసరం లేదు. గెలుపు నాదే సై అంటున్న అవంతి ఇక మౌనమే అర్ధాంగికారం అనే రీతిలో గంటా శ్రీనివాసరావు వ్యవహార శైలి ఉంటుంది. ఏది బయటకు చెప్పకుండా తను ఏం చేయాలో అది చేస్తూ సంచలనాలు సృష్టించడం గంటాకే సాధ్యం అయితే ఈసారి తెలుగుదేశం పార్టీ టిక్కెట్ విషయంలో చివరి జాబితాలో ప్రకటించడంతో కొంత నిరాశ లో ఉన్నప్పటికీ ఇక ప్రకటించిన నాటి నుండే ఎలా చేస్తే గెలుస్తాం. ప్రజలు సైకిల్ కే ఓటు వేసే విధంగా ముందుకు ఎలా వెళ్లాలి. ఇలాంటి ప్రణాళికలు గత ఐదు రోజులుగా అలుపెరగని కసరత్తు చేస్తూ ఐదేళ్ల దూరంగా నియోజకవర్గానికి ఉన్న ఐదు రోజుల్లోనే ఐదేళ్ల చరిత్ర తిరగరాసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసేసారు. అవంతి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, ఇక ఏ శ్రీనివాసుడికి భీమిలి నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారో జూన్ 04 కు తెలుస్తుంది.

## ఈ వేసవి మహాహాట్ గురూ..!

మొదటిపేజీ తరువాయి

కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లలో వేడిగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో చాలా ప్రాంతాలలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశాలలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నారు.

## పరుగెత్తనున్న పలాస రైళ్లు

మొదటిపేజీ తరువాయి

వేగాన్ని పెంచుతూ వాల్తేరు రైల్వే పచ్చజెండా ఊపింది. రైళ్ల వేగంతో విశాఖపట్నం- పలాస మధ్య మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు వేగవంతమైన ప్రయాణాలు, మెరుగైన కనెక్టివిటీని ఆశించవచ్చంటున్నారు. విశాఖపట్నం-పలాస సెక్షన్‌లో దాదాపు 200 కిలోమీటర్ల దూరం విస్తరించి ఉన్న మూడు లైన్‌లకు-అప్ లైన్, డౌన్ లైన్ మరియు మిడిల్ లైన్ (3వ లైన్) వర్తిస్తుంది. గోపాలపట్నం మరియు దువ్వాడ స్టేషన్‌ల మధ్య ఉన్న అప్ అండ్ డౌన్ లైన్‌కు పెరిగిన వేగం వర్తించదని వాల్తేరు రైల్వే స్పష్టం చేసింది. ఈ వేగాన్ని పెంచడం వలన ఎల్‌హెచ్‌బీ కోచ్ రైళ్లు, వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లతో సహా ఈ మార్గంలో నడిచే వివిధ రకాల రైళ్లకు వేగం ప్రయోజనం చేకూరుతుంది ఈ రైళ్లన్నీ గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో నడుస్తాయి.

## దుర్మార్గమైన కుట్ర చంద్రబాబుదే

మొదటిపేజీ తరువాయి

వాలంటీర్లు సేవలు నిలుపుదల చేసిన దుర్మార్గమైన కుట్ర చంద్రబాబుదేనని.... చేసిన కుతంత్రానికి వృద్దులు ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం జలుమూరు మండలం టెక్కలిపాడు, బసివాడ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేసే వాలంటీర్లు సేవలపై చంద్రబాబు కుట్రలు కుతంత్రాలు పన్నడం పై యువ నాయకులు నిప్పులు చేలరేగారు. పేదల కడుపులు కొట్టే దుర్మార్గమైన ఆలోచనలతో చంద్రబాబు ఇలాంటి కుయోక్తులకు తెరలేపారని, ఏప్రిల్ 1వ తేదీన అవ్వదాతలకు చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశాడని. అయితే రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని ఫూల్ ని చేయడానికి వృద్ధులు సిద్దంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్నకు..దాసన్నకు మద్దతుగా నిలవాలని. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెక్కలిపాడు , బసివాడ పంచాయతీల్లో ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు ప్రజలు పాల్గొన్నారు. ఇంటింటా యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడుకు కుంకుమ తిలకాలు, కర్పూర హారతులతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు జేసి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, స్థానిక సర్పంచ్ ధర్మాన బువ్వాజీ, బుద్దల శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ బండి ఎర్రన్నాయుడు , యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ, కోన దామోదర రావు, దాము మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో గుబులు! 'ఆశోక్' ఇలాకాలో రచ్చ..!

మొదటిపేజీ తరువాయి

పరిధిలోని శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవ ర్గాలు ఉన్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో కూటమి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థి లోకం మాధవికి టిక్కెట్ కేటాయించారు. దింతో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న కర్రోతు బంగార్రాజు తీవ్ర అసమ్మతి తో ఉన్నారు. జనసేన పార్టీ అభ్యర్థి లోకం మాధవి తో కార్యక్రమాలకు పాల్గొన కుండా దూరంగా ఉంటున్నారు. నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమా వేశాలు ఏర్పాటు చేశారు. అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీ చేసి తన సత్తా ఏమిటో చూపించాలని పంతంతో ఉన్నట్లు సమాచారం. తూర్పు కాపు ఓటర్లు ఎక్కువగా ఉండే నెల్లిమర్ల నియోజక వర్గంలో ఓసి బ్రాహ్మణ కులానికి చెందిన మాధవి కి టిక్కెట్ ఇవ్వడం పై నియోజకవర్గంలోని తూర్పు కాపులు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఎమ్మెల్యే ఎం.పి.టిక్కెట్ ను ఆశించారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం లో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను చేపట్టారు. మీసాల గీత కూడా విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం లో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. మీసాల గత తన వర్గంతో సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. గజపతి నగరం నియోజకవర్గం టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పల నాయుడు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ కు తనతో పాటు తన వర్గం సహకరించకుండా సహాయ నిరాకరణను డాక్టర్ కే.ఏ.నాయుడు చేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న కిమిడి నాగార్జున టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. చీపురుపల్లి టిక్కెట్ ను కళా వెంకట రావుకు టిక్కెట్ కేటాయించారు. దింతో కిమిడి నాగార్జున బహిరంగంగా నే తన అసం తృప్తి ని వ్యక్తం చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో కోళ్ల లలిత కుమారి, గొంప కృష్ణ ల మధ్య టిక్కెట్ పోరు తీవ్ర స్థాయిలో నడిచింది. చివరకు కోళ్ల లలిత కుమారి కి పార్టీ అధిష్టానం టిక్కెట్ కేటాయించింది. దింతో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడ్డ గొంప కృష్ణ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని బహిరంగంగా నే ప్రకటించారు. అసంతృప్తి లను బుజ్జ గించే పనిలో ఉన్నప్పటికీ వారు వెనక్కి తగ్గడం లేదని సమాచారం. జిల్లాలో ఎక్కువగా నియోజకవర్గాల్లో టిక్కెట్ ఆశించి భంగపడ్డ వారంతా పోటీకి సిద్దమవుతుండడంతో జిల్లా తెలుగుదేశం పార్టీలో గుబులు రేగుతోంది. అసంతృప్తు లు ఎన్నుకల్లో పోటీ చేస్తారా..?అధిష్టానం బుజ్జగింపులకు వెనక్కి తగ్గుతారా..? అన్నది తెలియా లంటే కొద్దీ రోజులుఆ గాల్సిందే మరి..!

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

మొదటిపేజీ తరువాయి

హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సోమవారం వర్చ్యువల్ విధానంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనుసరించాల్సిన విధానాలు, అవలంబించాల్సిన పద్ధతులపై దిశానిర్దేశం చేశారు. అదే జిల్లాలో నివాసం ఉంటూ అక్కడే పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లాల్లో నివాసం ఉంటూ ఇక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగంలో అవలంబించాల్సిన విధానాలపై, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ మేరకు వివిధ జిల్లాల కలెక్టర్లు వారి సలహాలు, సూచనలు అందజేశారు. విశాఖపట్టణం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జగన్ పాలనకు ప్రజలంతా సిద్ధం

మొదటిపేజీ తరువాయి

ప్రజలు మళ్ళీ ఎదురు చూస్తున్నారని ప్రజలు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి ధర్మాన అన్నారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నుండి ప్రచారాన్ని ప్రారంభించిన ధర్మాన వైకాపాశ్రేణులతో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు .రూరల్ మండలం తండ్యాంవలస పంచాయితీ, బెండువాని పేట గ్రామంలో లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నయు వనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారు, మళ్లీ ఇటువంటి అభివృద్ధి ప్రభుత్వం పేద ప్రజల పట్ల మక్కువ చూపే ప్రభుత్వం, అవ్వ తాతలకు సంక్షేమ ప్రభుత్వం, రావాలంటే అక్కా చెల్లెలు అన్నదమ్ములు పెద్దలు మీరందరూ కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అం డగా ఉండాలని పిలుపునిస్తూ మీ అందరి అమూల్యమైన ఓటు ధర్మాన ప్ర సాదరావుకు ఫ్యాన్ గుర్తుకే వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుదాం

మొదటిపేజీ తరువాయి

ప్రధాన కార్యాలయానికి సైకిల్ పై చేరుకొని అందరికీ ఆదర్శం గా నిలిచారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయో గించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపథ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనపరమైన చర్యలు ఇప్పటికే చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. కాలుష్య నియం త్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల యాజమాన్యం, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించడం ద్వారా విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించుటకు అందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్డీఏ కూటమితోనే మా ప్రయాణం



అనందపురంఏప్రిల్ 1 మేజర్ న్యూస్‌జనసేన ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తిజనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాలతో ఎన్డీఏ కూటమి తోనే మా ప్రయాణం సాగుతుందని ఆనందపురం మండలం జనసేన ప్రధాన కార్యదర్శి మూర్తి వివరణ ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో ,కష్టాలను తట్టుకొని పార్టీ కోసం కష్టపడి శ్రమించామని భీమిలి అసెంబ్లీ టికెట్ విషయానికి వచ్చేసరికి పూర్తిస్థాయిలో సందీప్ పంచికర్లకు రావలసిన టికెట్ వేరే వ్యక్తికి రావడం కొంచెం ఇబ్బంది కలిగించిందని అయినా కూడా అధినేత ఆదేశాలతో ఎన్డీఏ కూటమితో పార్టీ విజయానికి సందీప్ నాయకత్వంలో కష్టపడి పని , చేస్తామన్నారు

## పాలకొండ జనసేన అభ్యర్థిగా జయకృష్ణ

### జనసేన కండువా కప్పుకున్న జయకృష్ణ



పాలకొండ, ఏప్రిల్ 1, **మేజర్‌న్యూస్:** పాలకొండ జనసేన అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణ పేరు ఖారారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పాలకొండ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా కొనసాగిన జయకృష్ణ జనసేన కండువాను సోమవారం పీఠాపురంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యా ణ్ స్వయంగా కండువా కప్పి ఆహ్వానించారు. పొత్తులో భాగంగా పాలకొండ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించటంతో ఆ పార్టీ తరుపున రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసి అభ్యర్థించారు. దీనిపై పవన్ కళ్యాణ్ సానుకూలం గా స్పందిస్తూ నియోజకవర్గంలో సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. పాలకొండ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నుంచి పోటీ చేసేందుకు పడాల భూదేవీ, తేజోవతి, నిమ్మక జయకృష్ణలు హోరాహోరీ పోరు సాగించారు. పాలకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున ఎవరూ పోటీ చేస్తే బాగుంటుందని నిర్వహించిన సర్వేలో అధిక శాతం ఓటర్లు నిమ్మక జయకృష్ణ వైపే మొగ్గు చూపినట్లు తెలిసింది. దీంతో ఆయనకు టిక్కెట్ ఖారారు చేసేందుకు కళ్యాణ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జయకృష్ణ పీఠాపురంలో పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ అభ్యర్థిత్వంపై అధికారికంగా ప్రకటించాల్సి వుంది.

# కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ బానిస సంకెళ్లు నుండి విముక్తి

## జగనన్న కి జీవితాంతం రుణపడి ఉంటాం



పాడేరు :ఏప్రిల్ 01,మేజర్ న్యూస్ : గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ%శీ% చేస్తూ, ఉద్యోగ భద్రత లేక, చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులకు, రెగ్యులర్ చేసే ప్రక్రియలో ముఖ్య భూమిక పోషించి, కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి కి కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు యావన్మంది, జీవితాంతం రుణపడి ఉంటామని గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు పత్రిక ముఖంగాకృతజ్ఞతలు తెలియజేశారు. నాడొక ప్రకటన మీడియాకు విడుదల చేస్తూగత 20 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులను విధి నిర్వహణలో పూర్తిగాఉపయోగించుకున్నారే తప్ప ఏనాడు కాంట్రాక్ట్ ఉద్యోగుల యొక్క అభ్యున్నతి కోసం, వారి ఉద్యోగ భద్రత కోసం స్పందించిన దాఖలు లేవు కానీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ మడమతిప్పని నాయకుడిగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ఈరోజు 1-4-2024 న విధుల్లో చేరుటకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని.మా ఆనందానికి హద్దులే లేదని సంతోషం వ్యక్తం చేశారు.దీంతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 85 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ కూడా జగన్మోహన్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటామని చెబుతున్నామని, విధుల్లో చాలా ఆనందంగా సంతోషంగా చేరుతున్నామని.జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు తెచ్చే విధంగా గిరిజన ప్రజానీకానికి వైద్యా ఆరోగ్య సేవలు అందించడంలో క్షేత్రస్థాయిలో పూర్తిగా నిమగ్నమై పని చేస్తామని, రెగ్యులర్ అయిన కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులందరూ కూడా సంతోషంగా చెబుతున్నామని,గిరిజన ప్రాంత వైద్యానికి ఉద్యోగుల సంఘం తరపున మరొక్క మారు ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సంఘ నాయకులు లక్ష్మణరావు, మురళి, సత్యనారాయణ, మూర్తి, భీమన్న దొర మోహన్ రావు ,నాగరాజు, పడాల్, చలం రమేష్, కామేష్,తదితరులు తెలియజేశారు

## పేదవాడంటే చంద్రబాబుకి అసూయ!



జి.మాడుగుల ఏప్రిల్ 1. మేజర్ న్యూస్.పేదవాడు అంటే ప్రతిపక్ష అధినేత చంద్రబాబు నాయుడుకు ఎంత చులకనో ఆయన మాట్లాడే తీరును బట్టి అర్థమవుతుందని పాడేరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర రాజు అన్నారు. సోమవారం ఆయన స్థానిక మీడియా తో మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల అసెంబ్లీ సీటు జగన్మోహన్ రెడ్డి సాధారణ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులు ని నియమించడం పట్ల ఓర్వలేక పొత్తుల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నీచమైన వాఖ్యలు చెయ్యడం సరికాదని అన్నారు. పేదవాడు పైకి ఎదగాలని కోరుకునే వ్యక్తి జగన్ అని,పెత్తందారులు బాగుండాలని కోరుకునే వ్యక్తి చంద్రబాబు అని ఆయన ఎద్దేవా చేశారు. పెత్తందారులు మధ్యలో ఉండే చంద్రబాబు నాయుడు కి పేదవాలకోసం ఏమీ తెలుసు అని ప్రశ్నించారు. నువ్వు డబ్బు ఉన్నా పెత్తందారులకు టికెట్లు ఇచ్చి మీరందరూ ఏకమైన మా

## పొత్తు ధర్మాన్ని పాటిస్తాం... ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం



నర్సీపట్నం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. స్థానిక కృష్ణా ప్యాలస్ లో జనసేన పార్టీ బూత్ కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఉమ్మడి అభ్యర్థి గెలిపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ ఎటువంటి అభివృద్ధి చేయకపోగా ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూ ఐదేళ్ల కాలయాపన చేశారన్నారని విమర్శించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఏకమై వైసీపీ పరాజయమై లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి" ఆయుర్వేద" చిట్కాలు

గరుగుబిల్లి, ఏప్రిల్1, మేజర్ న్యూస్: ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ఆయుర్వేదంతో మంచి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి అన్నారు. ఈసందర్భంగా ఆయు ర్వేద వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వేసవి కాలంలో బయట ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో , ఇ%శీ%దుకు అనుగుణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని యెడల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, అదేవిధంగా శరీరం నీటి శాతాన్ని కోల్పోతుందని అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండే దుకు ఆయుర్వేద ఔషధాలు మరియు ఇంటివద్ద చేసుకోగలిగే కొన్ని ఆయుర్వేద చిట్కాలుతో ఉపశమన%శీ% పొందవచ్చన్నారు. సబ్జా గింజలు నాన బెట్టి, నిమ్మరసం కలిపి అందులో కొంచెం కండ శర్కర వేసి త్రాగాలన్నారు. మజ్జిగలో జీలకర్ర పొడి చిటికెడు, కొంచం బ్లాక్ సాల్ట్ కలిపి తీసుకోవాలని డాక్టర్ హేమాక్షి పేర్కొన్నారు. వట్టి వేరు (ఉశీర) పొడిచేసి అందులో కొద్దిగా ధనియాలు పొడి కలిపి కషాయం కాచి, కండ శర్కర కలిపి తీసు కోవాలని చెప్పారు. శతావరి (పిల్లి పీచర) వేర్లు పొడి పాలలో కలిపి తీసుకున్న ఉపశమన%శీ% కలుగు తుందని తెలిపారు. అతి మధురం అరచెంచా ఒక గ్లాసు నీటిలో కలిపి త్రాగాలని మధుమేహం ఉన్నవారు బెల్లం లేదా, తాటిబెల్లం కాని ఉప యోగించవచ్చని అన్నారు. ఉసిరిక పౌడర్ లో గుంట గలగర ఆకు, పెరుగు కలిపి తలకి పట్టించి గంట తర్వాత స్నానం చేయాలన్నారు. దోస కాయ రసం ముఖం, చర్మంపై పూతగా వేసుకున్న ఎండకి పొడి బారకుండా ఉంటుందని వివరిం చారు.

## నూతన సంవత్సర ఉగాది ఘనంగా జరుపుకోవాలి.



అచ్యుతాపురం ఏప్రిల్ 1 మేజర్ న్యూస్..మునగపాక మండలం-శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను ఘణంగా జరుపుకోవాలని "సమరసతా సేవా ఫౌండేషన్" జిల్లా సంయోజకులు చంద్ర మాలకొండయ్య అన్నారు. మునగపాక సంతబయలు రామాలయం లో జిల్లా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయ కాల గణన ప్రకారం ఉగాది నుండి సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఆరోజు ప్రతీ దేవాలయం ముందు,ప్రతీ ఇంటి ముందూ మామిడి తోరణాలు తో ముగ్గులు తో ధర్మ ధ్వజం తో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలన్నారు. ఒకరికొకరు ఎదురు పడిన ఉగాది శుభాకాంక్షలు తెలుపుకోవాలని సోషల్ మీడియా ద్వారా లో ఎక్కువ గా శుభాకాంక్షలు తెలుపుకోవాలని అన్నారు. కార్యక్రమాలలో అందరినీ కలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, ఖండ సంయోజకులు బి వి రమణ,మండల సంయోజకులు ఆడారి లక్ష్మణరావు,మండలం సహ సంయోజకులు గిన్నె వీరమహేశ్వరరావు

# జడ్పీటీసీ, వైస్సార్సీపీ పార్టీకి గాడు వెంకటప్పుడు రాజీనామా

## సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబెర్స్ 32 మంది రాజీనామా



భీమునిపట్నం,ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండల జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు ఒక ప్రవేట్ హెూటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు ప్రస్తుత వైఎస్సార్ సీపీ పార్టీ ప్రభుత్వ విధానాలు మరియు కక్ష సాధింపు చర్యలు తో పాటు రాష్ట్రాన్ని ఆదోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చకపోవడంతో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు వైఎస్సార్ సీపీ పార్టీకి మరియు జడ్పీటీసీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. వెంకటప్పుడు తో పాటు భీమునిపట్నం మండలం లోని 8 గ్రామ పంచాయతీ లో వివిధ హెూదాల్లో గల సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ సింగనబంధ ఎంపీటీసీ, తుపాకుల పైడిరాజు తాళ్లవలస ఉప సర్పంచ్ బుద్దరాజు సత్యన్నారాయణ దాకమర్రి ఉపసర్పంచ్ కంరుభుక్త రమావతి మజ్జివలస ఉప సర్పంచ్ నీలాపు అనసూయ మజ్జివలస పి ఎ సి ఎస్ డైరెక్టర్ గాడు తాతినాయుడు, మాజీ సర్పంచ్లు కరుబుక్త జోగినాయుడు, మజ్జి వెంకటరావు,కంరుభుక్త వెంకన్న, మాజీ ఎంపీటీసీలు మొకర సూర్యకాంతం,మజ్జి అప్పలకొండ చెల్లూరు వెంకటరావు,కనకల సన్యాసమ్మ మరియు గ్రామ సచివాలయం కన్వీనర్లు నీలాపు సూర్యనారాయణ,మజ్జి వెంకటరావు, గాడు తాతినాయుడు, కంరుభుక్త వెంకన్న, మాజీ పి ఎ సి ఎస్ వైస్ ఛైర్మన్ కనకల వెంకటరమణ,మాజీ పి ఎ సి ఎస్ డైరెక్టర్ గుడ్డాల ఎల్లయ్య మరియు వివిధ గ్రామంలో గల వార్డుమెంబెర్లు 32 మంది మరియు వివిధ హెూదాలో ఉన్న క్రియాశీల కార్యకర్తలు కూడా తమ పదవులతో పాటు వైఎస్సార్ సీపీ పార్టీకి రాజీనామా చేసారు

## తాండవ రిజర్వాయర్లో బోటు బోల్తా..ఒకరు గల్లంతు



నాతవరం మేజర్ న్యూస్ , గొలుగొండ మండలంలో చాలిక మల్లవరం గ్రామానికి చెందిన జన్ని పోతురాజు, గరగల అప్పారావులు కలిసి తాండవ రిజర్వాయర్ లో రాత్రి చేపల వేటకు వెళ్లారు. రాత్రి 11 గంటల సమయంలో అగస్మాత్తుగా బోటు తిరగబడ్డంతో ఇద్దరు నీట మునిగడంతో కేకలు వేశారు.ఇదే సమయంలో సమీపంలో వేట చేస్తున్న మత్స్యకారులు పోతురాజును రక్షించారు. గరగల అప్పారావు ఆచూకీ కనిపించలేదు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# సూర్య
## శ్రీకాకుళం

## గొట్టిపల్లి ప్రాథమిక పాఠశాల తనిఖీ
### నాణ్యమైన భోజనాన్ని అందించండి: ఎంఈఓ



**నరసన్నపేట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సోమవారం గొట్టిపల్లి ప్రాథమిక పాఠశాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తు న్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సుచి శుభ్రతపై నాణ్యత పై విద్యార్థుల నుంచి సమాచారాన్ని రాబట్టారు. భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ త్రాగునీటినిఅందుబాటులో ఉంచు కోవాలనిసూ చించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు.

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన
## సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు



**సారవకోట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో పోలింగ్ సెంటర్ ను స్థానిక ఎస్ ఐ జి అప్పారావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర గబోయే అసంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఆయన కో రారు అలాగే ఎటువంటి అవంచనీయ సంగటనలు జరగకుండా ప్రశాం తం గా పోలింగ్ జరగాలని ఆయన కోరారు మండలంలో ప్రతి పోలింగ్ స్టేష న్‌ను సందర్శించి ఎన్నికలు సజావుగా జరిగేటట్లు చూస్తామని పేర్కొన్నారు.

## 160 లీటర్లు నాటు సారా పట్టి వేత



**సీతంపేట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** సీతంపేట ఎస్.ఐ ఎం జగదీశ్ నాయుడు తన సిబ్బందితో రేగులగూడ గ్రామ పోలిమేరలో రెయిడ్ చేయగా 160 లీటర్ల నాటుసారా లభించడంతో సీతంపేట ఎస్.ఐ కేసు నమోదు చేసారు. ముద్దాయి పరారిలో ఉన్నాడు. అతని ఆచూకి కోసం గాలిస్తున్నట్లు సీతంపేట ఎస్.ఐ గారు తెలియపర్చారు.

# ఏకపక్షంగా దుకాణాల కూల్చి వేశారు!
### నోటీసులు లేవు తొలగించేశారు.. బాధితుల ఆవేదన



**నరసన్నపేట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక పాత బస్టాండ్ కంబకాయ జంక్షన్ వద్ద దుకాణాలు తొలగింపు ఉద్రిక్తతకు దారితీసింది. తమకు ఎటువంటి నోటీసులో ఇవ్వకుండా దుకాణాలను తొలగించడం అన్యాయమని బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేశారు. కంబకాయ జంక్షన్ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు గతంలో నిర్ణయించిన ప్రకారము ఇరువైపులా 10 అడుగుల చొప్పున తొలగించేందుకు పెద్దల సమక్షంలో నిర్ణయం జరిగిందని అయినా ప్రస్తుతం ఏకపక్షంగా ఆర్ అండ్ బి అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తొలగింపు ప్రక్రియ చేపడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని ఇరువైపులా తొలగింపు ప్రక్రియ చేపడితే తమకు బ్రతుకు తెరువైన దుకాణం కొంతైనా మిగులుతుందని అధికారులు పునః పరిశీలన చేయాలని వేడుకుంటున్నారు. ఆక్రమణల పేరిట తొలగింపుచేపడుతున్న అధికారులు గత 70 సంవత్సరాల నుండిఇక్కడ ఉన్న ఈ షాపులకు గ్రామపంచాయతీ కు పన్ను చెల్లింపు కూడా జరుపుతున్నా మని అయినా ఏకపక్షంగా తొలగింపు ప్రక్రియ చేపట్టడం అన్యాయమని వాపోయారు. ప్రభుత్వ స్థలాలుచెరువు గర్భాల్లో అనేక నిర్మాణాలు జరుగుతున్నా ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం. తమలాంటి వారిపై గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రతాపాన్ని చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రమాదం పొంచి ఉంది.. ఆదమరస్తే అంతే సంగతి



**నరసన్నపేట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** లస్థానిక పల్లిపేట జంక్షన్ వద్ద మురికి కాలువ ప్రమాదకరంగా మారింది. రద్దీ కూడలి కావడం జనసంచారం అధికంగా ఉండడం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం ఈ ప్రాంతంలో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ఎదురెదురుగా వచ్చిన వాహనాల గుద్దుకోవడం రోడ్డు దాటే సమయంలో ప్రమాదాల సంభవించడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ మద్యం దుకాణం ఒకవైపు, రోడ్లపై చిరు వ్యాపారాలు చేసేవారు ఒకవైపు, ఆటోలు బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు మరోవైపుఇంత రద్దీ కూడలి వద్దగత కొద్దిరోజులుగా ప్రమాదకరంగా ఉన్నమురికి కాలువ నిర్వహణపై ఎటువంటి చర్యలకు ఉపక్రమించని గ్రామపంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు. రోజులు, నెలలు గడుస్తున్నా కనీసంఒక ప్రమాద సూచికైనా ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికిపరాకాష్ట.రాత్రి సమయాలలో ఈ కాలువ వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ డ్రైనేజ్ పై పలకలు ఏర్పాటు గాని, చిన్న రక్షణ గోడ ఏర్పాటు వల్ల గాని ప్రమాదాలను నివారించవచ్చు. కానీ గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు మాత్రం ఎవరికి ఈ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణవాసులు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. అయినా అధికారులు ఎటువంటి చలనమూ లేదు. ప్రమాదం సంభవిస్తే గాని చర్యలకు ఉపక్రమించరేమో? వేచి చూడాలి ఏం జరుగుతుందో.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : గొండు శంకర్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** వైకాపా ఆరాచక పాలనతో విసిగి వేసారిన ప్రజానీకం మార్పును కోరుకుంటున్నారని, ప్రజాగళం కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్న తీరే అందుకు నిదర్శనమని శ్రీకాకుళం నియోజకవర్గం కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. ప్రజాగళం పేరిట ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని 30వ వార్డ్ ఇంచార్జి పాండ్రంకి శంకర్, ఆధ్వర్యంలో స్థానిక 7రోడ్ల కూడలి వద్దనుంచి సోమవారం ప్రారంభించారు. 29, 30 వార్డుల పరిధిలోని మార్కెట్, చంపాగల్లీ వీధి, దమ్మల వీధి, తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన. బిజెపి నాయకులతో కలసి పర్యటించారు. దుకాణాలు, ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలు, కూటమి అవసరాన్ని, కూటమిపై వైకాపా నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు వివరించారు. కాగా ప్రజాగళం పేరిట విచ్చేసిన శంకర్ కు అడుగడున ప్రజలు బ్రహ్మరథం పడుతూ, పూల మాలలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రజా వ్యతిరేక విధానాలు, అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలు అయిదేళ్లుగా విసిగిపోయారని. ఏ వర్గం సంతోషంగా లేరని అన్నారు. దుర్మార్గపు పాలనకు ఎప్పుడు అంతం చెబుదామని అంతా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ప్రజాగళం పేరిట పర్యటిస్తున్న తమకు వస్తున్న ఆదరణ నూతనోత్తజాన్ని ఇస్తుందన్నారు. కూటమిపై వైకాపా నేతలు ఎన్ని అసత్యాలు ప్రచారాన్ని చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అందుకు నిదర్శనమే కార్యక్రమానికి వస్తున్న ప్రజా స్పందన అని శంకర్ పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ కార్యక్రమాలు ప్రజాకార్షణ పొందాయని చెప్పారు. ఎన్ డి ఏ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోతాయన్న వైకాపా ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆ కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కూటమికి విజయం చేకూర్చి, మార్పునకు, రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత కోరాడ సర్వేశ్వరరావు. టీడీపీ నేతలు పాండ్రంకి దేవేందర్ నాయుడు, పాండ్రంకి రమేష్ నాయుడు, పాండ్రంకి అశోక్ నాయుడు, మైలపల్లి నరసింగరావు,ఇప్పిలి తిరుమలరావు, బోళ్ల నాగేంద్ర యాదవ్, బుర్రి మధు, దొండపాటి నవీన్, రెడ్డి శంకర్, పొన్నాడ రవి, అంబటి లక్ష్మి రాజ్యం, బోర గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇద్దరు వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా



**కొత్తూరు, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఇద్దరు వాలంటీర్లు స్వచ్ఛంధం గా రాజీనామా చేశారు. జి వంశీకృష్ణ, సొండి రాజ అనే వాలం టీర్లు తమ రాజీనామా పత్రాలు పంచాయితీ కార్యదర్శి జానకి స్వరూపరాణి కి అందజేశారు. జగన్మోహనరెడ్డి గెలుపు కోసం స్వచ్ఛందం గా సేవచేయా లని ఉద్దేశ్యంతో రాజీనామా చేసినట్లు తెలిపారు.జగనన్న ప్రభుత్వం లో భాగస్వాములు గా ఉండాలని ప్రజల కు మాచేతుల మీదుగా సేవలు చేయాల ని వాలంటీర్ గా పనిచేసినట్లు వారు తెలిపారు. జగన్ కోసం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మద్దత్తుగా రాజీనామా చేస్తున్నట్లు తెలియ జేశారు.రాజీనామా పత్రాలు అందాయని, వాటి ఆమోదం కోసం యం పి డి ఓ పంపించాల్సి ఉందని పంచాయితీ కార్యదర్శి జానకి స్వరూపరాని వెల్లడించారు.

# ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

## - ఉమ్మడి కూటమిపై ఎమ్మెల్యే ఫైర్
## - మేమంతా సిద్ధం సభలో జమ్మన

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు ఏం మంచి చేశారని, ఎన్నికలవేళ ప్రజల్లోకి వచ్చి మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారని ఉమ్మడి కూటమి అభ్యర్థుల పై ఎమ్మెల్యే జోగారావు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో సోమవారం మేమంతా సిద్ధం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీఎన్నికల పరిశీలకులు భాస్కర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ విశ్వసిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. అలాగే టెట్కో చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల జీవితాలు మారాయని ,ప్రతి సంక్షేమ పథకం రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రజల అవసరాల కోసం ప్రవేశపెట్టినవే అన్నారు. అనంతరం మేమంతా సిద్ధం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ కేవలం ఎన్నికలవేళ అసత్య హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకే ఉమ్మడి కూటమి ఏర్పడిందని, అయితే గతంలో మాదిరిగానే ఈసారి కూడా రాష్ట్ర ప్రజలు కూటమి అభ్యర్థులను చిత్తుగా



ఓడించడం ఖాయమన్నారు. ఎన్ని దుష్టశక్తులు కలిసి వచ్చిన ఎన్ని అసత్య హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో మరల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అటు జగన్ ను స్థానికంగా జోగారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నర్సిపురం గ్రామానికి చెందిన కీలక తెదేపా నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తో పాటు సర్పంచులు ఎంపీటీసీలు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి

## ఇంచార్జ్ డిసిపిఓ ఎంఏ నాయుడు

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** ఆధునిక యుగంలో కూడా కొన్ని కొన్ని మారుమూల ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా నేటికీ బాల్య వివాహాలు జరగడం విచారకరమని దీన్ని క్షేత్రస్థాయిలో అన్ని శాఖల సమన్వయంతోనే అడ్డుకట్ట వేయగలమని ఇంచార్జ్ డిసిపిఓ ఎంఏ నాయుడు అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వీటిని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలం తో పాటు చైల్డ్ హోమ్, వసతి గృహాలు ఉన్నాయని ఇవి అనాథ పిల్లలకు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రధానంగా పిల్లలు లేని దంపతుల ఆసక్తి మేరకు పిల్లల్ని వారు పెంచుకునేందుకు శ్రద్ధ చూపితే అందుకోసం దరఖాస్తు చేసుకుంటే వారి స్థితిగతులను బట్టి ఐసిడిఎస్ ద్వారా పిల్లల్ని కూడా ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు ఆధారంగా పెంచుకునేందుకు కూడా అవకాశం ఇస్తుందని అన్నారు. శాఖ పరంగా చైల్డ్ హోమ్ మరియు దత్తత పర్యవేక్షణ కేంద్రాల కోసం ప్రభుత్వం 1098 టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో కేవలం చిన్నారి లకు పౌష్టికాహారం గర్భిణీలకు పరీక్షల కాకుండా ప్రతి అంశంపై కూడా ప్రజల్లో అవగాహన తీసుకోరావాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాల్లో ర్యాలీలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నామని అనాధ పిల్లలు ఉంటే వారి బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఇందుకోసం జూన్లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవగాహన సదస్సులో ఆయనతోపాటు చైల్డ్ హోమ్ ఇన్చార్జ్ అన్నపూర్ణ గృహ మేనేజర్లు సోషల్ వర్కర్స్ ఎల్సిపిఓ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి తాపానికి ఆయుర్వేద చిట్కాలు

## - ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి సూచనలు
## - వడదెబ్బకు గురి కాకుండా ఆయుర్వేదంతో మంచి ఉపశమనం

**గరుగుబిల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ఆయుర్వేదంతో మంచి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి అన్నారు. ఈసందర్భంగా ఆయు ర్వేద వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వేసవి కాలంలో బయట ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో , ఇందుకు అనుగుణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని యెడల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, అదేవిధంగా శరీరం నీటి శాతాన్ని కోల్పోతుందని అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేం దుకు ఆయుర్వేద ఔషధాలు మరియు ఇంటివద్ద చేసుకోగలిగే కొన్ని ఆయుర్వేద చిట్కాలుతో ఉపశమనం పొందవచ్చు న్నారు. సబ్జా గింజలు నాన బెట్టి, నిమ్మరసం కలిపి అందులో కొంచెం కండ శర్కర వేసి త్రాగాలన్నారు. దోస కాయ రసం ముఖం, చర్మంపై పూతగా వేసుకున్న ఎండకి పొడి బారకుండా ఉంటుందని వివరిం చారు. అదేవిధంగా ఆహారం విషయానికి వస్తే ప్రస్తుత వేసవి కాలంలో ఎక్కువగా శాఖాహారం తీసుకోవాలని, తాజా ఆకుకూరలు, కీర దోస, పుచ్చకాయ వంటి నీటి



శాతం అధికంగా ఉండే వాటిని తీసుకోవాలన్నారు. వేపుడు పదార్థాలు, నూనె వంటలు బాగా తగ్గించుకో వాలన్నారు. పిల్లలను బయట ఫాస్ట్ ఫుడ్స్, చిరుతినుబం డారాలకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని హితవు పలికారు. కాటన్, లేతరంగు, తేలిక పాటి దుస్తులు ధరించాలన్నారు. ఆసుపత్రిలో ఆయుర్వేద ఔషధాలు చందనాసవ, ఉశీరాసవ, ధాన్య పంచక కషాయం, షడంగ పానీయం మొదలగునవి వేసవి తాపానికి ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సూచనలు పాటిస్తూ ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ హేమాక్షి కోరారు.

# 17 సూర్య పార్వతీపురం

## అవ్వ దీవించు ఉపముఖ్యమంత్రి రాజన్న దొర



**సాలూరు, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** రానున్న శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ సాలూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా అని అవ్వ నీ కుమారుల లా విజయం సాధించాలని దీవించు అని రాజన్న వృద్ధురాలను కోరారు సాలూరు 12వ వార్డు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రాజన్న దొర మాట్లాడుతూ సాలూరు మున్సిపాలిటీ పరిధిలో నా అభివృద్ధిని అభివృద్ధి చూసి ఓటు వేయాలని ఓటర్లను కోరారు సాలూరు పట్టణంలో తాగునీటి కోసం ప్రతి వార్డులో వ ఎమ్మెల్యే నిధులతో తాగునీరు సౌకర్యం కల్పించాలని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సాలూరు సిహెచ్ వంద పడకలు ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు ప్రజలు అంతమందికి మతాలతో సంబంధం లేకుండా నవరత్న పథకాలు అన్ని వర్గాల ప్రజలకి అందించామని మా అభివృద్ధి చేసి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వైయస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరా రు టిడిపి జనసేన నాయకులు మాటలు నమ్మొద్దని అన్నారు చంద్రబాబు మోసగాడు పవన్ కళ్యాణ్ వేషగాడు వారి మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని ముఖ్యమంత్రి చేసిన కార్యక్రమాలు నాకు శ్రీరామరక్ష అని అన్నారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ వైస్ చైర్ పర్సన్ వి అప్పలనాయుడు వైయస్సార్ పార్టీ సాలూరు పట్టణ నాయకులు గిరి రఘు సూరిబాబు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

## నేడు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై.వి రాక



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసిపి నాయకులు ప్రచారం వస్త్రాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా అపార్టీ రాష్ట్ర నాయకులు , రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పార్వతీపురం నియోజకవర్గానికి రానున్నారు. స్థానిక ఎమ్మెల్యేజోగారావు దగ్గరుండి పనులను సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా బహిరంగ సభతో పాటు ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహ ప్రతి వ్యూహాలను కార్యకర్తలకు వైవి సుబ్బారెడ్డి దిశా నిర్దేశం చేయనున్నారు. వైసిపి పనుల్లో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలని అలాగే ప్రతిపక్షం చేస్తున్న ప్రసారాన్ని ఏ విధంగా తిప్పి కొట్టాలో అన్నదానిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నారు. అంతేకాకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్న గృహసారథులతో పాటు మరికొంత ముఖ్య నాయకులతో ఆయన ముఖాముఖి నిర్వహించి, సలహాలు సూచనలు ఇవ్వనున్నారు. స్థానిక ఎమ్మెల్యే గృహ సమీపంలో భారీ ఖాళీ ప్రదేశంలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం సుబ్బారెడ్డి భారీ కాన్వాయ్ తో సభాస్థలికే చేరుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



అనందపురం,ఏప్రిల్ 1 మేజర్ న్యూస్:మండలంలో కుసులవాడ పంచాయతీ పరిధిలో సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ ఆధ్వర్యంలో మూడవ రోజులో భాగంగా శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భీమిలి శాసనసభ్యులు అవంతి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ముందుగా గణపతి పూజ ,గోపూజ అన్న కోస్మాండ, బలిహరణ, పూర్ణాహుతి హోమం కోలాటాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రాత్రి 7 గంటలకు సంస్కృతి క కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా దేవాలయం వద్ద సుమారు 4500 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ, మహంతి రమణ వెంకటలక్ష్మి, ఆలయ ఉత్సవ కమిటీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గిడ్డి. ఈశ్వరి కి న్యాయం చేయండి -అన్యాయం చేయకండి

### గిడ్డి ఈశ్వరి ముద్దు -రమేష్ నాయుడు వద్దు -ఈశ్వరి కి మద్దతుగా పట్టణంలో భారీ ర్యాలీ

పాడేరు,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం మరో మారు టిక్కెట్ కేటాయించే విషయం లో పునరాలోచన చేసి పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా గిడ్డి. ఈశ్వరి కి టిక్కెట్ ఇచ్చి న్యాయం చెయ్యాలని, అన్యాయం చెయ్యవద్దని, గిడ్డి ఈశ్వరి ముద్దు -రమేష్ నాయుడు వద్దు అనే నినాదంతో పాడేరు పట్టణ పురవీధుల్లో ఈశ్వరి మద్దతు దారులు 5మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ ఎత్తున చేరుకొని నినాదాలతో ఒరేత్తి%శీ%చారు. ముందుగా 5 మండలాల నుంచి తరలి వచ్చిన ముఖ్య నాయకులు,మండల అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్ నాయకులు,మహిళలు కుమ్మరి పుట్టు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి. ఈశ్వరి నివాసనికి చేరుకొని అక్కడ నుండి భారీ ర్యాలీ లో ఆర్ టి సి కంప్లెక్స్ మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ కూడలి అక్కడ నుండి మెయిన్ బజారు మీదుగా పాడేరు పట్టణ పురపాలక విధుల్లో పెద్ద ఎత్తున నినాదాలతో ఒరేత్తి ర్యాలీ చేయారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే ఏ తప్పు చేసారని.?, కష్ట కాలంలో నియోజకవర్గం లో కార్యకర్తలబాగోగులు చూడలేదనా..?, పార్టీ పిలుపుకార్యక్రమలు చెయ్యలేదనా..? పార్టీ జెండా మోయలేదనా..? పార్టీ కేడర్ తాగారానా..? ఏ సర్వేలు తప్పులు చేపిందానా ఆమెకు టిక్కెట్ కేటాయి%శీ%చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పాడేరు నియోజకవర్గం తెలుపు తథ్యం అవుతుందని తెలిసి కూడా ఈశ్వరి కి టిక్కెట్




ఇవ్వకపోగాఎక్కడెక్కడ తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులు వున్నారో తెలియని వ్యక్తి టిక్కెట్ ఇవ్వడం కార్యకర్తల మనో బావలకు కించపరిచే విదంగా ఉందని ఆవేదన వ్యక్తి పరిచారు. ఇప్పటికైనా అధిష్ఠానం పునరాలోచన చేసి గెలుపు గుర్రాల కు టిక్కెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కనుమరుగై పోవడం కాయమని మండి పడ్డారు. ఈ కార్యక్రమనికి అధిక సంఖ్యలో సుమారుగా 800 మంది వరకు పాల్గొన్నారు.

## 30 వేల భారీ మెజారిటీతో గెలిచి వైసీపీ జెండాను మళ్లీ ఎగరేస్తా

### ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



**నర్సీపట్నం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో నర్సీపట్నం నియోజకవర్గ నుండి 30 వేల భారీ మెజారిటీతో గెలిచి వైఎస్ఆర్సిపి జెండాను మళ్లీ నర్సీపట్నంలో ఎగరేస్తానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నాతవరం మండలం నాయకులతో ఎన్నికలలో వ్యవహరించాల్సిన వ్యూహాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు సజావుగా సాగుతాయని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఐదు సంవత్సరాలు ఎంతో గొప్పగా పని చేసిందని, ముఖ్యంగా కరోనా కష్ట కాలంలో మంచి సేవలు అందించిందన్నారు. అటువంటి వ్యవస్థ రెండు నెలలు ఖాళీగా ఉండేలా చంద్రబాబు నాయుడు ఎన్నికల సంఘంపై ఒత్తిడి తెచ్చారన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మరో 40 రోజుల్లో ఎన్నికలు ఉన్నాయని నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు ఆయన కుమారుడు విజయ్ దారుణ విమర్శలు చేస్తున్నారని, అందరికీ అభిమాన నటుడు చిరంజీవిని కూడా ప్రజారాజ్యం పెట్టిన దౌర్భాగ్యుడని విజయ్ విమర్శించాడని గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం అయ్యన్న, ఆయన కుమారుడు పెట్టే బేడా సర్దుకుని అల్లిపూడి వెళ్ళిపోవడం ఖాయమన్నారు. ఎన్నికలలో రౌడీయిజం గూండాయిజం చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అక్రమంగా వందల కోట్లు సంపాదించుకున్న అయ్యన్నపాత్రుడు మమ్మల్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే చివరి అవకాశం నన్ను గెలిపించండి అని అయ్యన్న అంటున్నాడని, కానీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గంలో నూటికి నూరు శాతం మహిళలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మీ కుటుంబానికి మేలు జరిగితేనే తిరిగి నన్ను గెలిపించండి అనే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా రెండోసారి ఎగరవేయడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల

## 19 మద్యం సీసాలు పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు



చోడవరం ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ - చోడవరం పట్టణంలోని అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన షాపుపై చోడవరం ఎస్. ఐ , డి.శేఖరం దాడులను నిర్వహించి 19 మద్యం సీసాలను సోమవారం పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు చోడవరం పూర్ణ థియేటర్ సమీపంలోని పాన్ షాప్ వద్ద 15 అక్రమ మద్యం సీసాలు పట్టుబడటంతో వాటిని స్వాధీన పరచుకొని, దూది సన్యాసిరావు పై కేసు నమోదు చేశామన్నారు. అలాగే చీడికాడ రోడ్డు జంక్షన్ లో గల శిరసపల్లి సురేష్ పాన్ షాప్ లో 4 మద్యం సీసాలు పట్టు పడటంతో వాటిని స్వాధీన పరచుకొని సురేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ .ఐ తెలిపారు.

## టి.నగరపాలెం గ్రామంలో వ్యక్తిపై దాడి చేసిన ఆర్మీ ఉద్యోగి



భీమునిపట్నం రూరల్, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, టి. నగరపాలెం దాడి చేసిన ఆర్మీ ఉద్యోగి. వివరాల్లోకి వెళితే టి.నగరపాలెం గ్రామంలో కోరాడ రామ మహాలక్ష్మి అతని కుమారుడు ఆర్మీ ఉద్యోగి కోరాడ రవికుమార్ ఇంటి స్థలాన్ని పల్లా శివ అని వారికి రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారు.. రిజిస్ట్రేషన్ చేసిన హద్దులు చూపించకుండా కాలయాపన చేస్తూ ఉన్నారు. ఇరువురు గొడవపడి 15-03-2024న భీమునిపట్నం పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్. నమోదు కూడా చేసి ఉన్నారు. పల్లా శివ అని వ్యక్తిపై కేసు నమోదు చేయడం వలన బెయిల్ కోసం అతని తమ్ముడు పల్లా రమేష్ సచివాలయం కి సాల్వెన్స్ కోసం వెళ్లి వస్తుండగా ఆర్మీ ఉద్యోగి అయిన కోరాడ రవికుమార్ మరియు కోరాడ విజయ్ కుమార్ అనే వ్యక్తులు పళ్ళ రమేష్ పై విచక్షణ రహితంగా కొడుతూ ఊర్లో కనిపించవా చంపేస్తా అని రోడ్డుమీద బరాబరా ఈడ్చుకుంటూ పోయాడు... ఒక ఆర్మీ ఉద్యోగ అయి ఉండి, చంపేస్తా అని బెదిరించడమే కాకుండా, ఒక నిరుపేద కుటుంబాన్ని జైలు పాలు చేసి, ఇలా ప్రవర్తించడం సరి కాదని స్థానికులే నివ్వరా పోతున్నారు. ఈ విషయంపై పోలీసులు దృష్టి సారించి ఆర్మీ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ ఎక్స్‌పో - 2024

విశాఖపట్నం, ఏప్రిల్ 1 మేజర్‌న్యూస్: స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ ఎక్స్‌పో - 2024 అక్కయ్యపాలెం పోర్ట్ కళావాణి ఆడిటోరియం, విశ్వనాథ్ కన్వెన్షన్స్ లో ఘనంగా జరిగింది. స్కూల్ డైరెక్టర్ ఎం రామునాయుడు, ప్రిన్సిపాల్ ఎం వాణిశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈవెంట్ లోభారతదేశం నలుమూలల నుండి అధ్యాపకులు, వివిధ పాఠశాలల అధిపతులు, విద్యావేత్తలు హాజరయ్యారు. భారతీయ విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్న స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ ఎక్స్‌పో - 2024 ఈవెంట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ పాఠశాలల్లో విద్యను పెంపొందించడం కోసం భారతదేశంలోని ఇతర విద్యావేత్తలతో పంచుకునే లక్ష్యంతో కేజీ స్థాయిలో ఎలాంటి పుస్తకాలు లేకుండా పాఠశాలలో వినూత్న విధానాలు, ఉత్తమ అభ్యాసాలను పెంపొందించడంపై అభినందనలు తెలియజేశారు. ఈవెంట్ లో భాగంగా పిల్లలు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు పిల్లలు ప్రపంచ పటంలోని అన్ని దేశాలను వారి రాజధానులతో పాటు గుర్తించడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ది హిందూ వార్తాపత్రిక నుండి ఏదైనా కథనాన్ని చదివారు. గణితం, ఇంగ్లీష్ మరియు జనరల్ సైన్స్‌తో కూడిన 3 సెట్ల ప్రశ్నపత్రాలకు కూడా సమాధానమిచ్చారు. పిల్లలు 1000 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. భారతదేశ మ్యాప్‌లోని అన్ని రాష్ట్రాలను వాటి రాజధానులు,



భౌగోళిక స్వభావాలతో పాటు గుర్తించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.ప్రాథమిక అంశాలలో ప్రాథమిక పరిజ్ఞానాన్ని పొందిన ప్రీకేజీ పిల్లలు 500 ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. 1, 2, 3వ తరగతి పిల్లలు ప్రత్యేకమైన చేతివ్రాతతో హయ్యర్ గ్రేడ్ టెక్స్ట్ బుక్ నుండి డిక్టేషన్‌పై వరుసగా ఇంగ్లీష్, హిందీ, తెలుగు రాయడం ద్వారా అందరినీ మంత్రముగ్ధులను చేశారు. 4వ తరగతి విద్యార్థులు 5వ తరగతి టెక్స్ట్ బుక్ ఆధారంగా మెరుపు వేగంతో మానసిక గణిత గణనలను పరిష్కరించి, వీక్షకులను అబ్బురపరిచారు.

## మండుతున్న ఎండలు.

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- సూర్య బానుడి ప్రతాపానికి మండలంలో ఎండలు తీవ్రంగా మండుతున్నాయి. దీంతో మధ్యాహ్నం సమయంలో మండల వాసులు బయటకి రావడానికి భయపడుతున్నారు. వివిధ అత్యవసర పనులు ఇంతే తప్ప మిగిలిన వారు బయటకు రాకుండా నివాస గృహాలోనే ఉండిపోతున్నారు. దీంతో మండలంలోని ప్రధాన రోడ్లు జనాలు లేక నిర్మానుష్యంగా కనబడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి కొంతమంది చెట్టు నీడలను ఆశ్రయించి ఉపశమనం పొందుతుండగా చిన్నారులు గెడ్డవాగుల్లో స్థానాలు చేస్తూ వేసవి తాపానికి ఉపశమనం పొందుతున్నారు.

# ఫ్రెండ్షిప్ కప్పు విజేత డాల్ఫిన్ డాన్స్ జట్టు

విశాఖపట్నం, ఏప్రిల్ 1 మేజర్న్యూస్:ఫ్రెండ్షిప్ కప్ కోసం గత మూడు రోజులుగా విశాఖ రైల్వే గ్రౌండ్స్ లో నిర్వహించిన విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ లో క్యాలు జనార్ధన్ కెప్టెన్సీలో డాల్ఫిన్ డాన్స్ జట్టు విజేతగా రెండవసారి ట్రోఫీ గెలిచింది. రన్నరప్ గా అజ్గర్ ఆలీ కెప్టెన్సీ నిర్వహించిన సింహగిరి 11 నిలిచింది. మహిళా కళాకారిణిలకు నిర్వహించిన మ్యాచ్లో శివ జ్యోతి టీమ్ సంధ్యా ప్రియదర్శిని టీమ్ పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. పీచు బాల్ తో ఆడిన ఎగ్జిబిషన్ మ్యాచ్ కు లీడర్ పత్రిక అధినేత వి.వి.రమణ మూర్తి గారు విశిష్ట అతిథిగా హాజరయ్యారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకార గ్రూప్ అధినేత , ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావు , పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ లు విజేతలకు టోఫీలను అందజేస్తూ మూడు రోజులు పాటు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి కళాకారుల ఐక్యత , అభివృద్ధి కోసం సత్సంకల్పంతో టోర్నమెంట్ ను హైదరాబాద్ ,విశాఖ కు చెందిన సినీ టీవీ రంగస్థల కళాకారులతో అత్యంత విజయవంతంగా నిర్వహించిన సత్గీత్ క్రియేషన్స్ అధినేత టీవీ9 గణేష్ గారిని శ్రీ విష్ణు స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డెమ్ యాదకుమార్ ను అభినందిస్తూ విదేశాలలో కూడా ఇటువంటి టోర్నమెంట్ల నిర్వహించాలని కోరారు. మరొక అతిథి విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులు సమాజ వికాసానికి ఎంతో అవసరమని వారి ప్రాధాన్యతను తెలియజేస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్ కు లిమ్కా బుక్ రికార్డు హోల్డర్ వేముల భాస్కరాచారి ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహరించగా , కామెంటేటర్లుగా రేడియో జాకి బబ్లూ , కరకవలస భాస్కర్ , అంపైర్లుగా భాస్కర్, అజయ్ వ్యవహరించారు. కళాకారుల ఆటపాటల



మధ్య సాగిన ముగింపు సభలో కుమారి మౌనిక నేతృత్వంలో నృత్య భారతి డాన్స్ అకాడమీ చిన్నారులు ,కుమారి వైష్ణవి ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు , కుమారి సాత్విక వెస్టన్ డాన్స్ , అడవిరాజు దేశభక్తి నృత్యం , శ్రీమతి స్వర్ణ , శ్రీమతి లక్ష్మీప్రియ పాడిన సినీ గీతాలు ఆహుతులను అలరించాయి.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ కళా సంస్థలకు చెందిన ప్రతినిధులు మేడా మస్తాన్ రెడ్డి , కోరుకొండ రంగారావు, ఆర్.వి.వి సత్యనారాయణ, ఏ.ఎం ప్రసాద్, ధనుంజయ్ ఎమ్మెస్ మాధవ్ , మొల్లి శేఖర్ , పైడి శంకర్రావులు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు టోర్నమెంట్ విజయానికి సహకరించిన రైల్వే గ్రౌండ్స్ యాజమాన్యానికి, కళాకారులకు టీవీ9 గణేష్ , యాదకుమార్ లు ప్రతీఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

## విమానాశ్రయంలో సందడి చేసిన ధోని...



మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖలో జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ముగించుకొని చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ టీం సోమవారం విశాఖ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. వారి వెంట ధోని కూడా వెళ్లడంతో వారిని చూసేందుకు క్రికెట్ అభిమానులు భారీగా విశాఖ విమానాశ్రయనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయమంతా సందడిగా మారింది

## వడ దెబ్బకు గురి కాకుండా తగు చర్యలు

### డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా

పాడేరు, ఏప్రిల్ 01,మేజర్న్యూస్ : సోమవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కే.ఎస్ జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచనలతో జిల్లాలోని ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగు చర్యలు తీసుకున్నట్లు జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పి హెచ్ సి లలో, హెల్త్



అండ్ వెల్నెస్ సెంటర్లలో అందుబాటులో ఉంచామన్నారు. బస్టాండ్లలో, ప్రధాన కూడల్లలో, సంతలలో స0త రోజులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సంబంధిత మెడికల్ ఆఫీసర్ అలాగే ఏఎన్ఎం ప్రజలకు అందించాలన్నారు. పసిపిల్లలు, వృద్ధులను ఆరోగ్య సిబ్బంది సందర్శించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. 108, 104 వాహనాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని, వడదెబ్బ సోకిన వారిని వెంటనే 108 లో ఆస్పత్రికి చేర వేయాలని ఆదేశించారు. వేసవిలో సురక్షితమైన నీటిని తాగాలని, ఐస్ తో కూడిన చల్లని పానీయాలు త్రాగకూడదన్నారు. దీని వలన గొంతు నొప్పి జ్వరం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువసేపు ఎండలో పనిచేసిన నిలబడిన శరీరమంతా చెమటలు పట్టడం కళ్ళు తిరిగి కింద పడిపోవుట శరీరం అంతా నల్లగా మారుతుందని, అటువంటి లక్షణాలను హీట్స్ సింకోపీ లక్షణాలుగా పరిగణించి వెంటనే రోగిని చల్లని ప్రదేశానికి తరలించాలని, స్పృహ నుంచి కోలుకున్న తర్వాత ఓఆర్ఎస్ ద్రవాన్ని త్రాగించాలని, రోగిని సమాంతరంగా పడుకోబెట్టాలని సూచించారు. అతి తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కార్మికులు కర్షకులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విశ్రాంతి తీసుకోవాలి ఎండలో పనిచేయకుండా ఉండాలన్నారు. వడదెబ్బ లక్షణాలు:- తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి. నెత్తికి టోపి పెట్టుకోవాలి లేదా రూమాలు కట్టుకోవాలి.టి ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిపిన నీటిని త్రాగవలేను. ఓరల్ రీ హైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును.వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలి. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం అంతా తుడవవలెను, శరీర ఉష్ణోగ్రత 101ళీ%ఖీ% - డిగ్రీస్ కంటే లోపునకు వచ్చే వరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. మరియు ఫ్యాను క్రింద ఉంచాలి. వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసము గాని, కొబ్బరినీరు లేదా చల్లని నీరు త్రాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న వైద్యుణ్ణి సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును.

## 25 వ వార్డులో మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి ఇంటింట ప్రచారం



నర్సీపట్నం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కు మద్దతుగా ఆయన సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆదివారం రాత్రి కుటుంబంతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. స్థానిక అబీద్ సెంటర్లోని అయ్యరక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె ప్రచారాన్ని ప్రారంభించారు. గడపగడపలోను మహిళలు ఆమెకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. వార్డులో తన కుమారుడు రాజేష్ ను కౌన్సిలర్ గా ఎలా గెలిపించారో, అదేవిధంగా రానున్న ఎన్నికల్లో తన భర్తను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆమె మాట్లాడుతూ, నర్సీపట్నం మున్సిపాలిటీ లో అధికారులు లక్షలకు లక్షలు దోచేస్తున్నారని, ప్రజల సొమ్మును వ్యర్థంగా ఖర్చు పెడుతున్నారని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 25వ వార్డుకు రూ. 2 కోట్ల 80 లక్షలు అభివృద్ధికి ఖర్చు చేశారని, ఈ ఐదేళ్ల కాలంలో పాతిక లక్షలు కూడా ఈ వార్డులో వైసిపి ఖర్చు చేయలేదన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో కనీస అభివృద్ధి జరగలేదని, రాష్ట్రం అప్పుల పాలయిందని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. రానున్నది తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వమేనని ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రమంతా అమల్లోకి వస్తాయన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసిందీ ఆయన వివరించారు. స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ పై విమర్శలు వర్షం కురిపించారు. అయ్యన్నపాత్రుడుకు భారీ మెజారిటీ వచ్చే దిశగా అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అయ్యన్న చిన్న కుమారుడు చింతకాయల రాజేష్, జనసేన పట్టణ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గవిరెడ్డి రమణ, కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు, వీరబాబు, కొరుప్రోలు అప్పలరాజు, లగుడు సత్తిబాబు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం మండలం దిబ్బపాలెం పంచాయతీ నుంచి అధికార పార్టీకి గట్టి సాక్ తగిలింది

అచ్చుతాపురం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్..అచ్యుతాపురం మండలం ఎస్ ఈ జెడ్ కాలనీ దిబ్బపాలెం పంచాయతీ మోటూరు పాలెం గ్రామం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల నుంచి జనసేన పార్టీ అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు బయలపూడి శ్రీరామదాసు మాజీ ఎంపీటీసీ సభ్యులు తుమ్మల రాజు దిబ్బపాలెం



జనసేన పార్టీ అధ్యక్షులు లాలం తాతారావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తుమ్మల సుధ, తుమ్మల సురేష్, తుమ్మల లక్ష్మణ్, కొప్పాక రాజు, బొడ్డా త్రినాథ్, ముప్పిడి రవి, ఎరిపల్లి సన్యాసిరావు, ముప్పిడి రమణ, ముప్పిడి సూరప్పారావు, పట్టు గార్ల సోమేశ్వరరావు, కోడూరు అప్పలరాజు, ముప్పిడి శివ, వేమవరపు గణేష్ వారితోపాటు సుమారు 200 మంది కార్యకర్తలు అధికార పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు అలాగే అదే పంచాయతీకి చెందిన దెబ్బ పాలెం గ్రామం నుంచి బయలు పూడి శ్రీరామదాసు లాలం తాతారావు ఆధ్వర్యంలో పుణ్యమంతుల సత్తిబాబు, కూనిశెట్టి రవి, పుణ్యమంతుల అప్పలరాజు, అందే అప్పలరాజు, అందే చిరంజీవి, కోట చిరంజీవి, ఇరిగిల చిన్నబ్బాయి, ఇరిగిల గణేష్, ఇరిగిల రమేష్ వారితోపాటు సుమారు 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జనసేనలో చేరారు మరియు అదే పంచాయతీకి చెందిన గొల్లల పాలెం గ్రామం నుంచి చొప్ప వెంకటరావు, నంబారు రామకృష్ణ, నంబరు గణేష్ వారితోపాటు 30 మంది కార్యకర్తలు అధికార పార్టీని వీధి జనసేనలో చేరారు వీరందరూ హరిపురంలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ గారి అధ్యక్షతన జనసేన పార్టీలో చేరికలు అనంతరం వారందరూ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యుడిగా సుందర విజయకుమార్ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కన్నబాబు రాజుకి తగిన బుద్ధి చెబుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనరెడ్డి శ్రీనివాసరావు మండల ప్రధాన కార్యదర్శి కొక్కిరగెడ్డ గెడ్డ పవన్ విజయ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ ఇచ్చే సీన్ లేక నాలుగు రోజులు వెనక్కి నెట్టారు

## జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కామెంట్స్

విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ ఉట్టిగెర్లేనమ్మ ఆకాశానికి ఎగిరిందని...ఖజానాలో డబ్బులు ఖాళీ అయిపోయితే...పెన్షన్ ఇచ్చే సీన్ లేక నాలుగు రోజులు వెనక్కి నెట్టారు..ముందుగానే పింఛన్ ఇచ్చే తేదీని నాలుగో తేదీకి మార్చేసి...పెన్షన్ సొమ్ముతోపాటు...వైసిపి అక్రమ సైన్యంతో నగదు పంచి పెట్టాలని ఆలోచన చేసింది...ఎన్నికల కమీషన్ ఈ వ్యవహారాన్ని గుర్తించి వాలంటీర్లు ఎవరు కూడా ఈ నెల పెన్షన్ పంపిణీ చేయకూడదని, వారి దగ్గర ఉన్నటువంటి డివైసులు గాడ్జెట్ లు కలెక్టర్ కార్యాలయం అప్పగించాలని ఆదేశించింది..దీన్నేదో తెలుగుదేశం పార్టీ చేసినట్టుగా...దీన్ని ఏదో కూటమి సభ్యులు చేసినట్టుగా...ఈ వైకాపా మూకలు మాట్లాడుతున్నాయి...పింఛను సొమ్ములతోపాటు...తాయిలాలు కూడా పంపకాలు చేయాలని...మాస్టర్ స్కెచ్ వేసుకున్న వైసీపీ లీడర్ కి ఇది మింగుడు పడటం లేదు...సీఎం జగన్మోహన్ రెడ్డికి ఐదుఏళ్ళు తాడేపల్లి పెలేస్ లో కూర్చుని...ఇప్పుడు జనాలును చూస్తుంటే కొత్తగా కనిపిస్తుంది...అధికారం రాకముందు జనాల్లో ఉండి...వచ్చాక జనాలకు దూరంగా ఉన్నటువంటి ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి...అందుకే ప్రజలు...చెప్పులతో స్వాగతం పలుకుతున్నారు...అయ్యా జగన్ మోహన్ రెడ్డి గారు మీ సలహాదారులు మాటలు వింటే...మీరు శాశ్వతంగా ఫ్యాన్ కింద కూర్చోవడం ఖాయం...మేమంతా సిద్ధం సభల్లో.. ఫ్యాను గాలికి కొట్టుకుపోతారు అంటున్నారు...ఎవరు కొట్టుకుపోతారు?మీరు కొట్టుకుపోతారని చెప్తున్నారా...జాగ్రత్త ఫ్యాన్ స్పీడ్ గా తిరిగితే...వైండింగ్ కాలిపోతుంది...ఫ్యాను పనిచేయకుండా పోతుంది...వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ క్రికెట్లో దారుణాతి దారుణాలు జరుగుతున్నాయి...కేవలం ఆంధ్ర మాత్రమే కాదు పక్కనున్న ఒరిస్సా వెస్ట్ బెంగాల్ వాసులు సైతం మోసపోతున్నారు..టికెట్లను బ్లాక్ లో అమ్ముకున్నారు...వెయ్యి రూపాయల టికెట్ ని 4000 కి 5000 కి అమ్మేరు...ఇంతకుముందు ఎప్పుడైనా మనం ఇలాంటిది చూసామా...మ్యాచ్ జరుగుతున్నటువంటి విశాఖ ఉత్తరాంధ్రవాసులు కొనుక్కుందాం అంటే టికెట్లు లేవు....కానీ మ్యాచ్కి కొద్ది గంటల ముందు స్టేడియం ముందు... వేసిన పిల్ల మెరిట్ టికెట్లు అమ్మారు...దీనిపై విచారణ జరిపించాలి...ఎలక్షన్ కమిషన్ ఈ వ్యవహారం కూడా దృష్టిలో పెట్టుకోవాలి...ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అటువంటి



కొంతమంది వ్యక్తులు ఈ మ్యాచ్ను కూడా...ప్రచారం చేసుకుని...టికెట్లు ఇచ్చిన ఘటనలు జరిగాయి...వస్తు రూపంలో ఇచ్చినా ధన రూపంలో ఇచ్చినా మరి ఏ రూపంలో ఇచ్చినా అవి తాయిలాలే..ఒక వ్యక్తికి జెడ్ కేటగిరి ఇవ్వాలంటే...మన కేంద్ర మంత్రిత్వ పరిధిలో...ప్రత్యేక కమిటీ ఉంటుంది...ఆ కమిటీ పూర్తిస్థాయి విచారణ పరిశీలనా పరిశోధన చేసిన తర్వాత...ఏ స్థాయి భద్రత ఇవ్వాలనేది నిర్ణయం తీసుకుంటారు...క్రికెటర్ సచిన్ మహేందర్ సింగ్ ధోనీ లాంటి వాళ్ళకి.. ఎక్స్ వై కేటగిరి ఇచ్చారు...జెడ్ కేటగిరి ఇవ్వాలంటే మరింత సూక్ష్మంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది...రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి భద్రత.. ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు...ఈ రెండిటినీ పరిగణలో తీసుకుంటారు...అసలు ఎన్నికలు వస్తున్నా వేళ...ప్రచార సమయంలో...లోకేష్ బాబు.. ఏదైనా ప్రమాదం జరుగుతుందని.. కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల.. సమాచారంతో.. జెడ్ క్యాటగిరి భద్రతను ఇచ్చారు...ఈ రాష్ట్రంలో సీనియర్ మంత్రి...అనేక క్యాబినెట్ లో ఉన్నవారు...బొత్స సత్యనారాయణ కు ఈ విషయం తెలియదా?...జెడ్ క్యాటగిరి అంటే అడిగితే వచ్చేది కాదు.. కేంద్రం పరిశీలిస్తే ఇచ్చేది అనేది ముందు ఆయన తెలుసుకోవాలి%ొమొన్న గంజాయి కి హబ్ నిన్న డ్రగ్స్ కి ఇవాళ్ళ ఈ సిగరెట్స్,గన్ కల్చర్ తెచ్చారు...దండుపాళ్యం బ్యాచ్ రౌడీలు కత్తుల తో పట్టపగలు నగరంలో హల్ చల్ చేస్తున్నారు...ఐదేళ్లలో జగన్ విశాఖ కు చేసింది ఏమైనా వుంది అంటే అది డ్రగ్స్ క్యాపిటల్ చేశాడు...మళ్ళీ వైసీపి ప్రభుత్వం వస్తె నగరాని రౌడీ ముకలతో నింపేస్తారు.

# కుట్రలు, మోసాలు చేయడానికే ఎన్నికలలో వస్తున్న కూటమి అభ్యర్థులను నమ్మవద్దు

### రెడ్డిపల్లి వైసీపీ ఎన్నికల ప్రచార సభలో సుబ్బారెడ్డి,ఝాన్సీ, అవంతి వ్యాఖ్యలు.



పద్మనాభం,ఏప్రిల్1, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మరొకసారి అధికారం దక్కించుకొని కుట్రలు,మోసాలు చేయడానికి రానున్న ఎన్నికలలో వస్తున్న కూటమి అభ్యర్థలను నమ్మవద్దని ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డనేటర్ వై.వి.సుబ్బారెడ్డి, విశాఖ ఎం.పి.అభ్యర్థి బొత్స ఝాన్సీ, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు అన్నారు.రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు , ఎంపీపీ కె.రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచార సభలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమంను చూసి ప్రతి పక్షం నాయకులు ఓర్వలేక పోతున్నారని వారు ఆరోపించారు. గతంలో భీమిలిలో ఎమ్మెల్యేగా చేసిన గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారానికి వచ్చినపుడు ఏమి అభివృద్ధి చేసారని నిలదీయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వృద్దులకు, వికలాంగులకు ఇంటికెల్లి ఫించన్లు ఇస్తున్న వాలంటీర్లుపైన చంద్రబాబు నాయుడు విషం చిమ్ముతున్నారని, వారి ఉసురు చంద్రబాబుకి తగులుతుందని వారు విమర్శించారు.సంక్షేమం, అభివృద్ధి ఆగకుండా ఉండాలంటే సి.ఎం.జగన్మోహనరెడ్డి బలపరిచిన వైసీపీ అభ్యర్థులు ఝాన్సీని, అవంతి శ్రీనివాసరావును రాన్నున్న ఎన్నికలలో గెలిపించాలని వారు కోరారు. ముందుగా పద్మనాభం జంక్షన్ నుండి అధిక సంఖ్యలో వాహనాలతో రెడ్డిపల్లి వరకు బారీ ర్యాలీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పనిచేయాలి

### - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల ముఖ్య సమావేశంలో

### - ముఖ్య అతిథులకు పాల్గొన్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : మండలంలో ఉన్న అన్ని గ్రామాల నాయకులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. మండలంలో ఉన్న 35 పంచాయతీల లో ఎన్నికల ప్రచారం ఏ విధంగా చేయాలి అన్న దానిపై చర్చించుకున్నారు. ఈ ఐదేళ్లలో మనం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మళ్లీ మాకు ఓటు వేయాలని ప్రజలను కోరండని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుచ్చయ్యపేట మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. అందులో భాగంగా బంగారు మెట్ట నుంచి కసింకోట వెళ్లే రోడ్డు డబల్ రోడ్డు చేసి చేసాం. తురకలపూడి లో కొత్త హాస్పిటల్ బిల్డింగ్ నిర్మించామని అని





అన్నారు. అలాగా అయితంపూడి తారు రోడ్డు నిర్మాణం చేసాం. బుచ్చయ్యపేట మండల కేంద్రంలో సిమెంట్ రోడ్డు వేసామని అన్నారు. బుచ్చయ్య పేట నుంచి జన్నవరం జంక్షన్ వరకు తారు రోడ్డు వేస్తున్నామం.ఎదుర్లగడ్డ గడ్డ బ్రిడ్జి నుంచి పెద మదినా గుణంపూడి రోడ్డు కూడా పూర్తి చేస్తున్నాం అని అన్నారు. పి భీమవరం పంచాయతీ గొన్నవానిపాలెం తారు రోడ్డు పూర్తి చేస్తున్నామని అన్నారు. వడ్డాది జంక్షన్ వెడల్పు చేసి తారు రోడ్డు వేయడం అలాగే డైవర్షన్ బ్రిడ్జి నిర్మించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులు ఒక్క బుచ్చయ్య పేట మండలంలోని చేశామని అన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మనం ప్రజల్లోకి ఓట్ల ఆడడానికి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. మీరందరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా బూడి ముత్యాల నాయుడుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దాకవరపు నాగేశ్వర దేవి, జడ్పిటిసి దొండా రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి మల్ల అచ్చం నాయుడు, వైస్ ఎంపీపీ దొండ లలిత నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ఉపాధ్యక్షుడు జోగా కొండబాబు, అనగా అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వడ్డాది లో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

### - సరైన ఆధారాలు లేని 50 వాహనాలు పోలీస్ స్టేషన్ కు తరలింపు

### - 15 మద్యం సీసాల తో ఒక వ్యక్తి, 9 లీటర్లు మద్యంతో మరో వ్యక్తి అరెస్టు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: అనకాపల్లి డీఎస్పీ ఆదేశాలతో కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట మండలంలో గల వడ్డాది గ్రామంలో అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్స్, వారి సిబ్బంది మరియు సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది మొత్తం 150 మందితో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా వడ్డాది గ్రామంలో రికార్డులు లేనటువంటి మరియు అనుమానిత 50 వాహనములను స్వాధీన పరుచుకుని ఆ వాహనంలపై కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అయినది. అంతేకాకుండా సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా అదే గ్రామంలో 15 మద్యం బాటిల్ తో ఒకరు, అలాగే తొమ్మిది లీటర్ల మద్యంతో మరొక వ్యక్తి పట్టుబడగా వారి ఇరువురిని కూడా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేశారు. తొమ్మిది లీటర్ల మద్యంతో దొరికిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం అయింది అని బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలియజేశారు.

# రణబీర్ కపూర్, రష్మిక మందన్నతో సమ్మర్ క్యాంపెయిన్‌ను ఆవిష్కరించిన సెవెన్‌అప్

విశాఖపట్నం: వేసవి రిఫ్రెష్‌మెంట్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లే ప్రయత్నంలో, 7 అప్ (ఆర్) బ్రాండ్ అంబాసిడర్‌లు రణబీర్ కపూర్ రష్మిక మందన్న నటించిన తాజా ప్రచారాన్ని విడుదల చేసింది . 'సూపర్ డూపర్ రిఫ్రెషర్' యొక్క చైతన్యాన్ని ప్రతిధ్వనిస్తూ, తాజా ప్రచారం రెండు ఉత్సాహభరితమైన బ్రాండ్ చిత్రాలను ఆవిష్కరించినట్టు పెప్సికో ఇండియా కోలా ఫ్లేవర్స్ కేటగిరీ లీడ్ శైలజా




జోషిచెప్పారు. ఉక్క బోతగా ఉండే వేసవి రోజులలో తాజాదనం పొందడానికి 7 అప్ ని మొదటి ఎంపికలా ఉండేలా ఇవి రూపొందించబడ్డాయన్నారు. ఈ చలనచిత్రాలు వినోదం పునరుజ్జీవన వేడుకల్లా ఉండటం తో పాటుగా ప్రతి క్షణాన్ని ఉత్తేజపరిచే అనుభవంగా మారుస్తాయన్నారు.ఈ చిత్రాలు ఒక చల్లని విశ్రాంతి యొక్క స్ఫూర్తిని సంగ్రహించేలా రూపొందించబడ్డాయని, ప్రతి సిప్ సాధా

17 సూర్య విజయనగరం

# వాలంటీర్లుపై నిమ్మగడ్డ ప్రసాద్ ఫిర్యాదుతో అవ్వ తాతలుకు పింఛను కష్టాలు

## రానున్న ఎన్నికల్లో కూటమి కి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారు: ఎమ్మెల్యే శంభంగి



బొబ్బిలి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వాలంటీర్లు పై మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ ప్రసాద్ కేంద్ర ఎన్నికల సంఘం నకు ఫిర్యాదు చేయడంతో పింఛను లోకము కార్యక్రమం నిలిచిపోయింది అని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు నిమ్మగడ్డ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఉదయాన్నే అవ్వ తాతలు కు చిరునవ్వు తో పింఛను ఇచ్చేవారని అలాంటి వాలంటీర్లు పై చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. సచివాలయం నుంచి పింఛను ఇవ్వడానికి ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది అవ్వ తాతలు కు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమికి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే శంభంగి హితవు పలికారు. అలాగే సింగనమల నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వీరాంజనేయ లను కించపరిచేలా మాట్లాడడం చంద్రబాబు నాయుడు కు తగదని అన్నారు. ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు కు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటే చిన్న చూపు అని ఎమ్మెల్యే శంభంగి ఎద్దేవా చేశారు. మరో మూడు నెలలు అవ్వ తాతలు కు పింఛను కష్టాలు తప్పవని తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాలంటీర్లు ద్వారా పంపిణీ చేయడం జరుగు తుందని ఎమ్మెల్యే శంభంగి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్లు విశ్వేశ్వర రావు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్తలు వేస్తే చర్యలు తీసుకుంటాం

## పారిశుద్ధ్య పనులును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: రోడ్ల పై చెత్తలు వేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మహారాణిపేట, కొత్త ఏరుకుల వీధి మరియు సింగారపు వీధి ఏరియాలలో పర్యటించారు. అనంతరం కొత్త ఎరుకల వీధి ఏరియాలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి కాలువలు తీయుటను పరిశీలించారు, ప్రతి చిన్న కాలువను సైతం విడిచిపెట్టకుండా డీసిల్టేషన్ జరగాలని పబ్లిక్ హెల్త్ మెస్త్రీలకు ఆదేశించారు. సింగారపు వీధి ఏరియాలో రోడ్లపై అక్కడక్కడ చెత్తలు ఉన్నట్లుగా పరిశీలించి వెంటనే ఏరివేయించాలని ప్రజలందరూ రోడ్లపై చెత్తలను వేయకుండా పారిశుధ్య కార్మికులుకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మల్లంపేట గ్రామ వాలంటీరు రాజీనామా



బాడంగి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: మండలంలోని భీమవరం సచివాల యం పరిధిలో మల్లంపేట పంచాయితీ సి11 క్లస్టర్ గ్రామ వాలంటీర్ గొట్ట పునాగమణి వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛందముగా రాజీనామ చేయడం జరిగిందని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఆమె రాజీనామా లేఖను భీమవరం గ్రామ సచివా లయ పంచాయితీ కార్యదర్శి మహేష్ కు అందించారని తదుపరి తనకు చేరిందని తను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# గ్రామ సచివాలయాలలోనే పింఛన్లు పంపిణీ



బాడంగి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మండలంలోని 18 గ్రామ సచివాలయలలో సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు సోమవారం ఆయన ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులతో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ పై సమీక్ష సమావేశమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన గ్రామ వాలంటీర్లను పింఛన్ల పంపిణీకి తదితర పనులుఅన్నింటికి దూరంగా ఉంచాలని వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లను బయోమెట్రిక్ పరికరములును తీసుకొని పిం ఛన్లు పంపిణీకి కావలసినటువంటి పరికరాలను తమ వద్ద ఉంచుకొని మిగి లినవి జిల్లా ఎన్నికల అధికారికి అందించాలని గ్రామ సచివాలయా లలోనే గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది కలసి సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారులందరికీపంపిణీ చేయాలని పింఛన్ లబ్ధిదారులు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డును తప్పని సరిగా తీసుకొని రావాలని పింఛన్ పుస్తకాలు తేవద్దని ఆయన పలు సూచన లు సలహాలు ఇచ్చారు ఈకార్యక్రమంలో వారి తో పాటు ఇఓపిఆర్డిఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో ఉమ్మడి అభ్యర్థి బేబినాయన ఇంటింటి ప్రచారం ముమ్మరం

## అడుగు అడుగునా బేబీ నాయనాకు ప్రజలు నీరాజనాలు



బొబ్బిలి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో గల 14వ వార్డులో ఉమ్మడి అభ్యర్థి బేబినాయన మంగళవారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు పూల్ బాగ్ మరియు అప్పయ్యపేట నందు తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గడప గడపకి వెళ్లి ప్రచారం చేస్తూ,ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది. ప్రజలు అడుగడుగునా పూలతో నీరాజనాలు పట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ శాసనస భ్యులు తెంటు లక్షునాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి 14వ వార్డు మాజీ కౌన్సిలర్ ఏగిరెడ్డి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్ బాబు,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ. భాస్కరరావు, రాష్ట్ర పెన్షన్ దారుల అధ్యక్షుడు రౌతు.రామమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకర సాయిరమేష్,బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి.సత్యనారాయణ, బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బర్లి శ్రీదేవి,జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్ గారు,పెద్దింటి మనోజ్ తదితర కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

## సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంభంగి పిలుపు



బొబ్బిలి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణంలో గల సూర్య రెసిడెన్సి పక్కన బొబ్బిలి నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ వైవి సుబ్బారెడ్డి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ హాజరుకా నున్నారు. కావున నియోజకవర్గంలో గల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, సర్పం చులు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, యువ జన అధ్యక్షులు, వివిధ కార్పొరే షన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పిఎసిఎస్ అధ్యక్షు లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గృహ సారధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికలకు సహకరించాలి



చీపురుపల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: శాసన సభ, పార్లమెంటు స్థానాలకు త్వరలో జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని ఎస్ ఐ కె కిరణ్ కుమార్ నాయుడు కోరారు. ఎన్నికల్లో భాగంగా ఎక్కడ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని నడిపల్లి, గచ్చలవలస గ్రామాల్లో బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ఎన్నికలు సందర్భంగా గ్రామస్తులు ఎవరు వివిదాలకు వెళ్లకుండా ఉండాలన్నారు. వివాదాల్లోకి వెళ్లి కేసుల్లో ఇరుక్కున్నారంటే తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. ముఖ్యంగా యువత వివాదాలకు దూరంగా ఉండి ఎటువంటి కేసుల్లో లేకుండా ఉండేందుకు సహకరించాలన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా

# అందరూ సహకరించాలి



రేగిడి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఎస్ ఐ శ్రీనివాసరావు కోరారు. గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలిగి ప్రశాం తంగా ఓటు వేసుకోవాలని సూచించారు. ఎవరైనా అల్లరి మూకలు గొడవలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తే అలాంటి వారిని పెద్దలు మందలించాలని సూచించారు. గొడవలు పడితే నష్టమే తప్ప ఉపయోగం ఉండదని అందు వల్ల ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాటల ప్రభుత్వం కాదు వైసీపీ ది చేతల ప్రభుత్వం

## మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** వైకాపాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నెల్లిమర్ల నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంపడం, తాళ్ల పేట గ్రామాలకు వెళ్లి ఓటర్లను మరోసారి తనను గెలిపించడమే కాకుండా వైకాపా ప్రభుత్వం వచ్చే విధంగా ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. తాను జడ్పీ చైర్మన్ గా, నియోజక వర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పనిచేసే ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలన్నారు. ఎప్పుడు కనబడని వ్యక్తులు తనపై ప్రత్యర్థి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని అటువంటివారు ఎన్నికలప్పుడే కనబడతారని తర్వాత వారి జాడే కానరాదని అటువంటి వ్యక్తులకు ఓట్లు వేసి మోసపోవద్దు అంటూ ఓటర్లను అభ్యర్థించారు. తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానన్న ఆశాభావాన్ని బడ్డుకొండ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పీటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, ,వైస్ ఎంపీపీలు చంటి రాజు, రమేష్, నాయకులు, పుప్పాల లక్ష్మీనారాయణ, త్రినాధ రావు, ఎల్లమ నాయుడు, సర్పంచులు పిన్నింటి కుమార్, కోట్ల రఘు, తేసేట్టి గణేష్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి మహిళగా పోటీ చేస్తున్న.. ఆశీర్వదించండి

## జనసేన, తెదేపా, భాజపా ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవి ఇంటింటి ప్రచారం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గం లో జనసేన, తెదేపా, భాజపా ఉమ్మడి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న తొలి మహిళగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ లోకం మాధవి నాయకులతో కలిసి మండలంలోని కని మెట్ట, కందివలస, గోవిందపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. నియోజకవర్గంలో పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే సాగు, తాగునీరు తో పాటు యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం తరుపున పోటీ చేస్తున్న తొలి మహిళగా మీ ఆడపడుచు గా భావించి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్న ఆశాభావాన్ని ఓటర్ల వద్ద వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ, తెదేపా నాయకులు చిన్ననాయుడు, శంకర్రావు, తమ్మి నాయుడు, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ కాకుండా చంద్రబాబు ది కుటిల రాజకీయం

## ప్రతిపక్షం తీరుపై మండిపడిన బడ్డుకొండ



**పూసపాటిరేగ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్ల లో కూడా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలు చేస్తున్నారంటూ నెల్లిమర్ల ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు ఘాటుగా విమర్శించారు. మండలంలోని తాళ్ల పేట గ్రామంలో వైకాపా నాయకులతో కలిసి సోమవారం చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలను ఎండగట్టారు. జగన్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాక పింఛన్లను రూ. మూడు వేలకు పెంచడమే కాకుండా ప్రతి నెల ఒకటో తారీకునే సూర్యోదయానికి ముందే లబ్ధిదారులు పింఛన్లు అందుకునే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు పుణ్యమా అంటూ ప్రతినెల వాలంటీర్లు ఇచ్చే పింఛన్లను ఇవ్వకుండా కోర్టులో కేసులు వేయించి సకాలంలో పింఛన్లు అందకుండా ప్రతిపక్షం వద్దు పడడం శోచనీయమంటూ బడ్డుకొండ మండిపడ్డారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లలో కూడా చంద్రబాబు నాయుడు చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, తాజాగా జరగబోయే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి, పేదలకు మరింత న్యాయం చేస్తారన్న ఆశాభావాన్ని బడ్డుకొండ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనా యుడు, జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పీటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, నాయకులు కుమార్,ఎ,ల్లమనాయుడు, లక్ష్మీనారాయణ, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు తనిఖీ



**రేగిడి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండలం ఖండ్యాం పంచాయతీ చిన్న గెద్దలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపిఓ ఎస్ హరినాథ్ సోమవారం పరిశీలించారు. ఉపాధి పని చేస్తున్న 109మంది వేతనదారుల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వేతనదారులతో మాట్లాడుతూ రెం డు పూటలా కొలతల ప్రకారం పని చేసినట్లైతే 272 రూపాయిలు వేతనం వస్తుంద న్నారు. మేట్లు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూట లా పంపించాలని తెలిపారు. ప్రతీ వేతనదారులు తాగునీరు, షెడ్లు ఏర్పా టు చేయాలన్నారు. ఈయనతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, మేట్లు ఉన్నారు.

# పటువర్ధనం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట



**వంగర, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో పటువర్ధనం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సోమవారం నాడు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలో ప్రజలు ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని. స్వామివారికి పాలు తేనె నెయ్యి టెంకాయలు పెరుగు గంధం పంచ అమృతాలుతో నీటితో అభిషేకాలు పూజలు ఆచరించి హెూమం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి.తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న మహిళలు, పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# భారత్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాళ్ల రవి



**మాడుగుల, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** భారత్ సమాజ్ డెవలప్ పార్టీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మాడుగుల జగ్గన్న చావడి ప్రాంతానికి చెందిన తాళ్ల రవిని ప్రకటించారు. ఈ మేరకు తాళ్ల రవి మాట్లాడుతూ భా రత సమాజ డెవలప్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చింతాడ సూర్యం తనను నియమించినట్టుగా సోమ వారం ఉదయం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తాళ్ల రవి మాట్లాడుతూ భారత సమాజ్ డెవలప్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించే విధంగా మేనిఫెస్టో విడుదల చేసిందని దాని ప్రకారం ప్రజలకు సంపూర్ణమైన విద్య తో పాటు విద్యార్థి చదివినంత కాలం ఉచితంగా విద్య ఏర్పాటు. సంపూర్ణ మద్యపాన నిషేదం ఇంటికో ఉద్యోగం, గర్భిణీలకు పోషకాహార సరఫరా వంటి విధానాలతో ఈ పార్టీ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిందని ఆయన భారత సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకి ఓటువేసి మమ్మును గెలిపించండి

## రాజాం వైసీపీ అభ్యర్థి తేలే రాజేష్



**వంగర, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇరువాడ, కింజంగి , చౌదరివలస గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి తలే రాజేష్ పర్యటించి, రానున్న అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తులకు ఓట్లు వేసి తనను,విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్ర శేఖర్ ఇరువురు కు ఫ్యాన్ గుర్తుల పై ఓట్లు వేసి గెలిపించాలని రాజాం నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి తలే రాజేష్ కోరారు.సోమవారంనాడు ఆయన మండలంలో ఇరువాడ, చౌదరివలస, కింజంగి గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం లోపాల్గొన్నారు. ఓటర్ల వద్దకు వెళ్లి గతఏడేళ్లలో రాష్ట్రంలో ప్రభుత్వం మంచి పనులు చేసిందని వివరించారు.అంతేకాకుండా ప్రజలను ఆప్యా యంగా పలకరిస్తూ ప్రజా ఆశీర్వాదం కోరారు. మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్ ముఖర్జీ,మండల పార్టీ అధ్యక్షులు కరణం సుదర్శన్ రావు, వైస్ ఎంపీపీ, మండల జెసిఎస్ కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వర రావు డైరెక్టర్ బొంతు వెంకట్రావు సర్పంచ్ పెద్దిరెడ్డి విజయమ్మ, ఎంపిటిసి బెవర నూకం నాయుడు, పార్టీకార్యకర్తలు, మహిళలు, మండల పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ఆనంద్‌కి అవకాశమిస్తే.. అంతా ఆనందమే..

## ఆడారి సతీమణి మాలతి ఓటర్లకు అభ్యర్థన



విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఆయన సతీమణి మాలతి వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ కో అబ్జర్వర్ పేడాడ రమణి కుమారితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 90 వ వార్డు బుచ్చి రాజుపాలెం పరిసర ప్రాంతాల్లో వార్డ్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ఇన్చార్జ్ చుక్క ప్రసాద్ రెడ్డితో కలిసి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు మహిళలు బొట్టుపెట్టి హారతులు తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్ గారిని గెలిపించుకుంటే మీ భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఆనంద్ కుమార్ కి ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి దీవించాలని ఆమె కోరారు. గత 18 నెలల గా ఆడారి ఆనంద్ కుమార్ గారు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసే మీరు ఓటు వేయండి అని తెలియజేశారు . ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డి గారిని మరల మనం ముఖ్యమంత్రి ఎందుకు చేసుకోవాలో అని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఆడారి'కి జననిరాజనం



విశాఖపట్నం, ఏప్రిల్ 1 మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 91వ వార్డులో జీవీఎంసీ కో-ఆప్షన్స్ సభ్యులు బెహర భాస్కరరావు ఆధ్వర్యంలో విశాఖ వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుచ్చిరాజుపాలెంలో ప్రారంభమైన ప్రచారంలో భాగంగా ఆయనకు ముందుగా ఆనంద్ కుమార్ గారికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు సాలువలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి వారి సమస్యలు విన్నారునియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మీరు ఓటు వేయాలన్నది మీరే నిర్ణయించుకోవాలని ప్రజలను కోరారుఈ సందర్భంగా వీరు ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ... వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రిగా ఎందుకు రావాలన్న విషయాన్ని ప్రజలకు వివరించారుఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, గుని శెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదవాడంటే చంద్రబాబుకి అసూయ!

## మత్స్యరాస విశ్వేశ్వర రాజు .



జి.మాడుగుల ఏప్రిల్ 1. మేజర్ న్యూస్.పేదవాడు అంటే ప్రతిపక్ష అధినేత చంద్రబాబు నాయుడుకు ఎంత చులుకానో ఆయన మాట్లాడే తీరును బట్టి అర్థమవుతుందని పాడేరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి విశ్వే శ్వర రాజు అన్నారు. సోమవారం ఆయన స్తానిక మీడియా తో మాట్లా డుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల అసెంబ్లీ సీటు జగన్మోహన్ రెడ్డి సాధారణ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులు ని నియమించడం పట్ల ఓర్వలేక పొత్తుల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నీచమైన వాఖ్యలు చెయ్యడం సరికాదని అన్నారు. పేదవాడు పైకి ఎదగాలని కోరుకునే వ్యక్తి జగన్ అని,పెత్తందారులు బాగుండాలని కోరుకునే వ్యక్తి చంద్రబాబు అని ఆయన ఎద్దేవా చేశారు. పెత్తందారులు మధ్యలో ఉండే చంద్రబాబు నాయుడు కి పేదవాలకోసం ఏమీ తెలుసు అని ప్రశ్నించారు. నువ్వు డబ్బు ఉన్నా పెత్తందారులకు టికెట్లు ఇచ్చి మీరందరూ ఏకమైన మా లాంటి పేదవాళ్లు చేతిలో మీరందరూ ఓటమీ చెందడం ఖాయమని అన్నారు.

# వన్యప్రాణుల అక్రమ రవాణాకు టాస్క్ ఫోర్స్ చెక్...



మర్రిపాలెం, మేజర్ న్యూస్: వన్యప్రాణుల అక్రమ రవాణాకు టాస్కోర్స్ పోలీసులు చెక్ పెట్టారు. విశ్వసనీయ సమాచారంతో ఆదివారం రాత్రి గోపాలపట్నంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద రెండు నెమళ్లు, దుప్పిల కొమ్ములు, నక్షత్ర తాబేలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎక్కడనుండి అక్కడకు రమణా చేస్తున్నారన్న అంశంపై విచారణ చేపట్టారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు.

# గురుమూర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిప్పల వంశీ రెడ్డి



గాజువాక, మేజర్ న్యూస్ పెందుర్తి మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి జన్మదినం పురస్కరించుకొని 74 వ వార్డు కార్పొరేటర్ విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి 74 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురుమూర్తి రెడ్డి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో వంశి రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 74 వ వార్డు అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు సుమారు 200 మందితో గురుమూర్తి రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి పూలదండ వేసి బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై నాయుడు. డా: ఎస్ రాజారావు. అనపర్తి త్రినాద్. సీకు దుర్గారెడ్డి,కరజడ కృష్ణ,అప్పల రెడ్డి, మిర్యాలు రాజు, వియ్యపు కిషోర్ ,పాపారావు,ఆర్టీసీ మూర్తి, మహేష్, గౌరిశీ రామలక్ష్మి, ఓమ్మి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులు ఉసురు చంద్రబాబు నాయుడుకి తగులుతుంది

## ఎన్నికల కమిషనర్ పెన్షన్ విషయంలో ఆలోచించాలి



**భీమునిపట్నం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వృద్ధులు ఉసురు చంద్రబాబు కు తగులుతుందని, పెన్షన్ లు అందక అవ్వ తాతలు విల విల ఆడుతున్నారని ఈ విషయంలో ఎలక్షన్ కమిషనర్ పునర్ ఆలోచించాలని భీమిలి వై కా పా అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం భీమిలి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దుర్మార్గమైన చర్యలకు ఒడిగెట్టాడని వాలంటరీ లచే పెన్షన్ పంపిణి జరగకుండా అడ్డుకున్నారని అన్నారు. ఎన్నికలకు, వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు అందించే పెన్షన్ కు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మొదటినుండి చంద్రబాబు వాలంటరీ వ్యవస్థను వ్యతిరేకిస్తున్నారు అన్నారు. ఎండల్లో వృద్ధులు దూరంలో ఉన్న సచివాలయం కి వెళ్లి పెన్షన్ అందుకునే పరిస్థితి కల్పించారన్నారు. ఎన్నికల కమిషనర్ ఈ విషయమే మరొకసారి పరిశీలించాలని కోరారు.గంటా ఇంత వరకు నాలో ప్రేమ చూసావు, నా మరో రూపం నీకు చూపిస్తా. మంచిగా ఉంటే మంచిగా ఉంటా, లేదా నేను భయపెట్టగలనని అవంతి ఆందోళన వ్యక్తం చేశారు. వై కా పా నుండి టీడీపి లో చేరికలపై ఆయన మండిపడ్డారు. భీమిలి లో నా రాజకీయం నీకు చూపిస్తాను. అవంతి ఏంటో నీకు చూపిస్తాను. జూన్ 04 వ తేదీన చూసుకుందాం ఎవరు గెలుస్తారని అవంతి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైసీపీలో చేరిన 200మంది జన సైనికులు

**- 41 వ వార్డు క్లీన్ స్వీప్ చేస్తాం...**

**- కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే గణేష్ కుమార్**



విశాఖపట్నం, ఏప్రిల్ 1 మేజర్‌న్యూస్:జీవీఎంసీ 41 వ వార్డు జ్ఞానాపురం నుండి 200 మంది జనసేన యువకులు దక్షిణ వైసీపీలో చేరారు. ఆశీలమెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో జే. సి.ఎస్ మండల అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో వారు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోడిగుడ్ల శ్రీధర్ మాట్లాడుతూ వాసుపల్లినీ 41వ వార్డు నుండి అత్యధిక మెజార్టీ అంది స్తామని, దక్షిణంలో వార్ వన్ సైడ్ మాత్రమే నన్నారు. 41వ వార్డుకు సంబంధించి క్లీన్ స్వీప్ చేస్తామని అన్నారు. నిలకడ లేని జనసేనలో భవిష్యత్తు లేక వాసుపల్లి గణేష్ కుమార్ పై ఉన్న నమ్మకంతో జగనన్న అందిస్తున్న సుపరిపాలన నచ్చి భారీగా యువకులు వైసీపీలో చేరేం దుకు స్వచ్ఛందంగాముందుకు వస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సంక్షేమం నచ్చి పార్టీలో చేరిన యువకులందరికి అండగా ఉంటామన్నారు. దక్షిణ నియో జకవర్గంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీ తీసుకువచ్చే బాధ్యతమీరంతా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు వైసిపి నాయకులు వేలంగిణి రావు, రమేష్ కళ్యాణ్, శ్యాంసుందర్ రెడ్డి, అరసాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పైడిమాంబ ఆలయం వద్ద అన్నదానం

## సర్పంచ్ అప్పలనాయుడు



పరవాడ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: పైడిమాంబ అమ్మవారి మారువారం పండగ సందర్భంగా మంగ ళవారం అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అప్పల నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామంలో ప్రజలు, సినిమా హాల్ జంక్షన్ ప్రజలు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి పైడితల్లమ్మ అమ్మవారి గుడి దగ్గర అన్న సమారాధన కార్యక్రమం కు భక్తులందరూ విచ్చేసి అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరనీ అన్నారు

## ఆలయ ప్రారంభోత్సవంలో పైలా ప్రసాదరావు



మాడుగుల, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: మాడుగుల మండలం పోతన పూడి అగ్రహారం శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంనకు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రసాద్‌తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మడగల రమణ, సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, కోరుకొండ సూరి అప్పారావు, పెంటకోట రాము, యూనిట్ ఇంచార్జి గుడివాడ సూరిబాబు, బూత్ ఇంచార్జి పడాల దేముడు, బోద అప్పారావు, బీజేపీ నాయకులు ధర్మిశెట్టి నారాయణరావు, జనసేన నాయకులు పడాల శ్రీను, బంటు నాగరాజు, వీరవల్లి అగ్రహారం తెలుగు దేశం పార్టీ నాయకులు పాసిలి నగేష్, రేఖా వెంకటరమణ,సలాపు ముత్యా లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో వివేక్ మాస్టర్ మైండ్స్ విద్యార్థిని ప్రతిభ



వంగర, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: నవోదయ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించి వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థిని కాంబోతుల పూజశ్రీ ప్రతిభ చాటింది..నవోదయ విద్యాలయం వెన్నెలవలసలో సీటు సాధించిన కాంబోతుల పూజశ్రీ కి సోమవారం వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ బెవర ఈశ్వర రావు. ఉపాధ్యాయ బృందం పారినాయుడు, నేతాజీ, వెంకటపతి, చక్రపా ణి, విశాలాక్షి, శివకృష్ణ, రమేష్, దన్నాన దాలినాయుడు అభినందించారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం



రామభద్రపురం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: మండల పరిధిలో అరిక తోట గ్రామంలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ 15 వ వారిత్సి కోస్తవ ము ప్రముఖ పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజాలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి ఉదయం నుంచిస్వామి వారి కి అభిషేకాలు పూజలు ఆలయ అర్చకులు రవి శర్మ ఆధ్వర్యంలో జరిగాయి అలాగే బొబ్బిలి ఎమ్మెల్యే సంబగి వెంకట చిన్నప్పల నాయుడు శ్రీ వెంకటేశ్వర దర్శించు నిర్వహించారు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుకున్నారు అనంతరం మూడు వేల మందికి మహానదాన కార్యక్రమం నిర్వహించారు.

# కౌన్సిల్ తీర్మానం బేఖాతరు

### మున్సిపల్ కమిషనర్‌కు వైసీపీ నేత నక్కాన వెంకట్రావు ఫిర్యాదు

నెల్లిమర్ల, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం కేటాయింపు విషయంలో కౌన్సిల్ తీర్మానాన్ని బేఖాతరు చేసినట్లు స్థానిక వైసీపీ సీనియర్ నాయకుడు, విశాఖ జూ మాజీ డైరెక్టర్ నక్కాన వెంకటరావు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని శ్రీకృష్ణ ఆలయంతో పాటు శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి కేటాయిస్తూ ఇటీవల నగర పంచాయతీ కౌన్సిల్ తీర్మానం చేసినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే సదరు స్థలా న్ని పూర్తిగా ఆక్రమించి, దౌర్జన్యం గా కన్యకా పరమేశ్వరి ఆలయం మాత్రమే నిర్మిస్తున్నారని పేర్కొన్నా రు. తీర్మానం ప్రకారం ఆ స్థలంలో సగం శ్రీకృష్ణ ఆలయానికి కేటా యించాలని కమిషనర్‌ను వెంకట రావు కోరారు.



# వెనక్కి తగ్గని గొంప ఇండిపెండెంట్‌గా పోటికి సిద్ధం

### విడి పోయి పోటీ పడితే టీడీపీ కె నష్టం అంటున్న విశ్లేషకులు

లక్కవరపుకోట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: వేపాడ మండలానికి చెందిన మాజీ టీడీపీ రాష్ట్ర కార్య దర్శి గొంప కృష్ణ అధిష్టానం టికెట్ విషయం లో బుజ్జగించే ప్రయత్నాలు విఫలమై పోవడం తో టికెట్ ఇస్తామని చెప్పి అధిష్టానం మోసగించింది కనుక తానూ వెనక్కి తగ్గేది లేదని తేల్చిసిన గొంప రోజుకో సమావేశాన్ని నిర్వహిస్తూ తానూ ఎందుకు ఇండిపెండెంట్ గా నిలబడుతున్నది ప్రజలకు వివరించే ప్రయత్నము చేస్తున్నారు అయితే ఇలా ఒకే పార్టీ లో వుంటూ టీడీపీ కేడర్ ని విడగొట్టి ఎవ్వై బలం ఎంతో నిరూపించుకునే ప్రయత్నం లో అటు టికెట్ పొందిన లలిత కుమారి ఇటు గొంప కృష్ణలు ఇద్దరు మొత్తంగా టీడీపీ ఓట్లను చీల్చడం వలన చివరికి వైసీపీ కి మేలు జరిగితే ఇద్దరు నష్టపోయే ప్రమాదం ఉందని రాజకీయా విశ్లేషకులుఅంటున్నారు అంటున్నారు మొన్నటి వరకు వైసీపీ లో వర్గపోరు తో డీలా పడ్డ కడుబండి కి టీడీపీ లో వర్గపోరు తారాస్థాయికి చేరడముతో తన గెలుపుకు మార్గం సుగమం అయ్యిందని భావిస్తున్నట్లు సమాచారం ఇది నిజం కనుక వైసీపీ నుంచి రఘు రాజు ఒక్కరే వ్యతిరేకంగా బయటకు కనిపిస్తే మిగిలిన వైసీపీ నాయకులూ అందరు కలిసి ప్రచారం చేస్తుంటే టీడీపీ లో ఎక్కువ నాయకులు విడిపోయి స్తబ్దుగా వున్నారు గెలుపు ఎవర్ని వారించాలి అన్నా ప్రచారం ముఖ్యం అందులో ఆయా ప్రాంతాల నాయకులు పాల్గొనడము కూడా ముఖ్యమే అప్పుడే కార్యకర్తలో జోష్ ప్రజల్లో నమ్మకము ఏర్పడి ఆ నమ్మకము ఓటు గా మారుతుంది ఈ సారి ఎస్ కోట లో త్రిముఖ పోటీ తప్పదు అని తేలిపోయింది చూడాలి ప్రజలు ఏ పార్టీ ని నమ్మి ఓటు వేస్తారో ఎవరిని తమ నియోజక వర్గ నాయకునిగా గెలిపిస్తారో ఈ సారి టికెట్ ఎదో లా లలిత కుమారి పోరాడి పొందినా గొంప కృష్ణ కొంప ముంచుతారేమో అన్న భయం అలముకుంది.

# ప్రచారానికి సిద్ధమవుతున్న కళా

### నేడు లోకేష్‌ను కలవనున్న నాగార్జున

చీపురుపల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అభ్యర్థిగా కిమిడి కళా వెంకట్రావు చీపురుపల్లి నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు. పార్టీ అభ్యర్థిగా ఎన్నిక ప్రచారం కోసం కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాజాం పట్టణంలో సోమవారం జరిగిన సమావేశానికి నియోజకవర్గంలోని దిగువ శ్రేణి నాయకులంతా హాజరు కావడం విశేషం. మరో వైపు తనకు అధిష్టానం చీపురుపల్లి నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తుందన్న నమ్మకంతో పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుతో పార్టీ రాష్ట్ర కార్యాలయానికి నాగార్జున బృందం సోమవారం సాయంత్రం ఇక్కడి నుంచి వెళ్లారు. ఒకే పార్టీ నుంచి ఒక వర్గం పార్టీ అధినేతను కలిసేందుకు వెళ్లగ, మరో వర్గం అధిష్టానం ప్రకటించిన అభ్యర్థిని కలిసేందుకు వెళ్ళడం విశేషం. కాగా చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల నుంచి సుమారు 20 వాహనాలతో వంద మందికి పైగా కార్యకర్తలు, నాయకులు వెళ్లి కిమిడి కళా వెంకట్రావును కలిసి సన్మానించి చీపురుపల్లి రావాలని ఆహ్వానం పలికినట్టు తెలిసింది. దీనికి ఆయన స్పందిస్తూ పార్టీ అధ్యక్షుడు చెప్పిన విధంగా నడుచుకోవాలని, ఆ నేపథ్యంలోనే చీపురుపల్లి నుంచి పోటీకి సిద్ధమైనట్టు తెలిపారని సంభందిత వర్గాల సమాచారం. బొత్స సత్యనారాయణ పై పోటీచేసి గెలిచిన, ఓడినా టీడీపీ ప్రభుత్వం ఏర్పాటైతే మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని అధిష్టానం కళా కు హామీ ఇచ్చిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీ ప్రచారానికి కళా వెంకట్రావు



రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో టీడీపీ టికెట్ ఆశించిన టీడీపీ సీనియర్ నాయకుడు కె త్రిమూర్తుల రాజు, ఇప్పుడు టికెట్ ఆశించిన కిమిడి నాగార్జున లకు ఒకే విధంగా పార్టీ నుంచి భంగపాటు ఎదురైందని తెలుగు తమ్ములు భావిస్తున్నారు. కాగా నియోజకవర్గంలో టీడీపీ ఎవరికి టికెట్ ఇస్తే వారి కోసమే తమ్ములు పనిచెయ్యడం సహజమేనని అంతవరకు టికెట్ ఆశించిన అభ్యర్థి కోసం ప్రయత్నం చేస్తూనే వుంటారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇది టీడీపీ గత వైభవం. చీపురుపల్లి నుంచి బొత్స సత్యనారాయణ పోటీ చెయ్యడం ప్రారంభంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొన్నా రానురాను ఆయన పార్టీలకతీతంగా వ్యక్తిగత ఇమేజ్ సొంతం చేసుకున్నారు. దీంతో టీడీపీ కి కంచు కోటగా ఉన్న చీపురుపల్లి నియోజకవర్గం కాస్త సత్తిబాబు సొంత నియోజకవర్గంగా మారింది. ఈ నేపథ్యంలో ఇద్దరు రాష్ట్ర స్థాయి నాయకులు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఎదురెదురుగా పోటిచెయ్యడం చీపురుపల్లి నియోజకవర్గంలో ఇదే మొదటి సారి.

# తల్లి విజయానికి తనయుడు ప్రచారం

కొత్తూరు, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్: మండల ప్రధాన కేంద్రమైన కొత్తూరు లో సోమవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజయానికి ఆమె తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ ఇంటింట ప్రచారం చేపట్టారు. కొత్తూరు మెయిన్ వీధిలో వైసీపీ మండల నేతలతో ఇంటింట ప్రచారం చేశారు .తన తల్లిని గెలిపించి శాసన సభకు పంపిస్తే ప్రజలకు అండగా ఉంటారని ఆయన తన ఇంటింట ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన తల్లికి మద్దత్తు ఇవ్వాలని కోరారు. ఐతే తన అనుచరులు తో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రచారంలో పాల్గొంటానని తెలియజేశారు. ఆయన వెంట సారిపల్లి ప్రసాదరావు, కలమ



ట రమేష్ బూర్లె శ్రీనివాసరావు, యల్ తిరుప తి రావు, గండివలస ఆనం దరావు, తీర్లంగి కృష్ణమోహన్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చన్న మాతృమూర్తి అంత్యక్రియలలో పాల్గొన్న బగ్గు



**నరసన్నపేట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు మాతృమూర్తి కింజరాపు కళావతమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. గ్రామంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# రేపు చినమేరంగిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

## - వైసీపీకన్వీనర్ రామారావు,జెడ్పీవైస్ ఛైర్మన్ బాపూజీనాయుడులు వెల్లడి

## - మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** చినమేరంగిలో బుధవారం నిర్వహించనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంకు మండలం నుండి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల పరిషత్తు అధ్యక్షులు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు వెల్లడించారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈసందర్భంగా ఎంపీపీ రామారావు, బాపూజీ నాయుడులు మాట్లాడుతూ పార్వతీ పురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి, ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమేరకు మండలవైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్త లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్‌లు, విధిగా విస్తృతస్థాయి సమావే శంకు హాజరు కావాలని ఎంపీపీ రామా రావు, బాపూజీనాయుడులు కోరారు.

# మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజును కలిసిన కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజును సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం గజపతినగరం తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. గజపతినగరం నియోజకవర్గంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరికలపై పెద్దలు అశోక్ గజపతిరాజుని సంప్రదించి వారి సలహా లు సూచనలను గజపతినగరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి లికొండపల్లి శ్రీనివాస్ చర్చించారు. కొండపల్లి శ్రీనివాస్ వెంట బొండపల్లి మండల నాయుకులు కెరటం గ్రామ సర్పంచ్ రాజేష్, రయింద్రం సర్పంచ్ చిన్న రాజు ఉన్నారు.

# రాజకీయ పార్టీలు ప్రచారానికి విధిగా అనుమతి తీసుకోవాలి

## నియోజకవర్గ ఆర్వో చిన్నికృష్ణ

**రావికమతం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలు ప్రచారానికి విధిగా అనుమతి తీసుకోవాలని చోడవరం రిటర్నింగ్ ఆఫీసర్ చిన్నికృష్ణ తెలిపారు. సోమవారం మండలంలో కొత్తకోట హైస్కూల్లో పోలింగ్ కు సిద్ధం చేసిన బూత్ లను ఆయన పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ నాయకులు గ్రామాల్లో ప్రచారానికి వెళుతున్న వాహనాలు నెంబర్లతో సహా ఆన్లైన్లో సువిధ యాప్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బహిరంగ సభలకు సంబంధించి కూడా స్టేజ్ సైజు కుర్చీలు వివరాలు కూడా దరఖాస్తు లో వివరించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ వరకు ఈ ఖర్చు అంతా రాజకీయ పార్టీలు కు చెందుతున్నారు. నామినేష న్ తర్వాత అభ్యర్థి ఖాతాకు వెళుతుందని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రతి మంగళవారం సమావేశం నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నామని వివరించారు. అన్ని పోలింగ్ బూత్ లో ఎన్నికల కమిషన్ సూచించిన త్రాగునీరు విద్యుత్ ఫర్నిచర్, మరుగు దొడ్లు ర్యాంపు, సౌకర్యాలు ఉన్నవి లేనివి తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ రమణారావు విఆర్ఓ మూర్తి ఎంఆర్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను నిర్మూలించాలి

## ఇంచార్జ్ డిసిపిఓ ఎంఏ నాయుడు

**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** ఆధునిక యుగంలో కూడా కొన్ని కొన్ని మారుమూల ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా నేటికీ బాల్య వివాహాలు జరగడం విచారకరమని దీన్ని క్షేత్రస్థాయిలో అన్ని శాఖల సమన్వయంతోనే అడ్డుకట్ట వేయగలమని ఇంచార్జ్ డిసిపిఓ ఎంఏ నాయుడు అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వీటిని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలం తో పాటు చైల్డ్ హెూమ్, వసతి గృహాలు ఉన్నాయని ఇవి అనాధ పిల్లలకు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రధానంగా పిల్లలు లేని దంపతుల ఆసక్తి మేరకు పిల్లల్ని వారు పెంచుకునేందుకు శ్రద్ధ చూపితే అందుకోసం దరఖాస్తు చేసుకుంటే వారి స్థితిగతులను బట్టి ఐసిడిఎస్ ద్వారా పిల్లల్ని కూడా ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు ఆధారంగా పెంచుకునేందుకు కూడా అవకాశం ఇస్తుందని అన్నారు. శాఖ పరంగా చైల్డ్ హెూమ్, దత్తత పర్యవేక్షణ కేంద్రాల కోసం ప్రభుత్వం 1098 టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసింది, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో కేవలం చిన్నారి లకు పౌష్టికాహారం గర్భిణీలకు పరీక్షల కాకుండా ప్రతి అంశంపై కూడా ప్రజల్లో అవగాహన తీసుకోరావాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాల్లో ర్యాలీలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నామని అనాధ పిల్లలు ఉంటే వారి బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఇందుకోసం జూన్లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవగాహన సదస్సులో ఆయనతోపాటు చైల్డ్ హెూమ్ ఇన్చార్జ్ అన్నపూర్ణ గృహ మేనేజర్లు సోషల్ వర్కర్స్ ఎల్సిపిఓ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి గౌత శిరీష

**మందస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. క్షేత్రస్థాయిలోని కార్యకర్తలని కలుపుకొని, పలాస. పరిధిలో గల సర్పంచులను ఎంపీటీసీలను సమన్వయపరుస్తూ ముమ్మరంగా క్షేత్రస్థాయి నుంచి ప్రజల్లో ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఒకటికి రెండుసార్లు సుడిగాలి పర్యటన చేస్తూ, వీధి వీధుల్లో ,కాలనీ లో వార్డు ,వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే. పలాస నియోజకవర్గం లో సంపూర్ణ అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ పలాస నియోజకవర్గంలో మూడు మండలా లకు సంబంధించిన వైసీపీ నా యకులు రౌడీ ఎంత అంత కా దు మీ అందరి కీ తెలిసిందే నాకు ఒక్క అవకా శం ఇస్తే చాలు అభివృద్ధి అంటే ఏంటి చూపి స్తానంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# డిటిసి రవీంద్రనాధ్‌కు ఘన సన్మానం

**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 1, మేజర్‌న్యూస్:** ఉద్యోగ విరమణ చేసిన డిప్యుటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జిఆర్ రవీంద్రనాధ్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన మార్చి 31న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో రవీంద్రనాధ్‌ను ఆదివారం సాయంత్రం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో మూడు జిల్లాల రవాణాశాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వడ్డీ సుందర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రవీంధ్రనాధ్ శాఖాపరంగా చేసిన సేవలను కొనియాడారు. సుమారు 36 ఏళ్లపాటు రవాణాశాఖలో సుదీర్ఘ సేవలందించిన రవీంధ్రనాధ్, విధి నిర్వహణలో విశేషంగా రాణించారని అన్నారు. ఆయన సిన్సియారిటీ, కార్యదక్షత, సహృదయత ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు. రవీంధ్రనాధ్ శేషజీవితం సుఖఃసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి ఆర్‌టిఓ రమేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, డిప్యుటీ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# గిజబలో ఘనంగా ప్రారంభమైన శివాలయ ప్రతిష్ట మహోత్సవాలు

**- శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**గరుగుబిల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామం లో సోమవారం శ్రీకాశీవిశ్వేశ్వరస్వా మి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రక్షాబం ధనం, పరిషత్తు పంచగవ్య ప్రాశన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, గ్రామప్రదక్షణ, జలాది వాసము, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా గ్రామ ప్రదక్షణ, జలా ధివాసం కార్యక్రమంలో భాగముగా మహిళలు పెద్ద సంఖ్యలో బిందెలతో నీళ్లు పట్టుకుని తిరువీధి మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామ ప్రదర్శన, జలాధివాసం కార్యక్రమం సంద ర్భంగా కోలాటం ప్రదర్శనతో ఊరేగింపుగా శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వరకు తరలి వెళ్లారు. మూడవ తేదీన ఉదయం మండప దేవతా అర్చనలు, ప్రతిష్టాంగ హెూమములు, విగ్నేశ్వర, పార్వతిదేవి సమేత కాశీ విశ్వేశ్వ రస్వామి, వల్లీ దేవసేన సహిత సుబ్రమణ్య స్వామి, నాగబంధ, నవగ్రహ సమేత యంత్ర ము, శిఖర విగ్రహ ధ్వజ ప్రతిష్టాపనలు, మహా పూర్ణా హుతి, తదిత ర పూజాకార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి శాంతి కళ్యాణ మును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ట్లు తెలిపారు. శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్స వంలు గ్రామ పురోహితులు పులఖండం రాంబాబుశర్మ సంపూర్ణ పర్యవేక్ష ణలో శ్రీపతి దుర్గా ప్రసాద్ శర్మ, మణికంఠశర్మల, ఆధ్వర్యంలో నిర్వ హిం చడం జరుగుతోందని కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధముగా ప్రతిష్ట మహోత్సవములు ముగింపు రోజు అయిన బుధవారం ఆలయ ప్రాంగ ణంలో భారీ అన్న సమారాధన కార్యక్ర మంను నిర్వహించడం జరుగు తుందన్నారు. శ్రీకాశీవిశ్వేశ్వ ర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద ములు స్వీకరించాలని కోరారు.

### కలిశెట్టి అప్పలనాయుడుకు

# పలువురు అభినందనలు



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజక వర్గ తెలుగదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర శిక్షణ తరగతులు మాజీ డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి గా ఎంపికై సందర్భంగా విజయనగరం పార్లమెంట్ నలుమూలల నుండి లిఅప్పలనాయుడులు సోమవారం పలువురు అభినందనలు తెలిపారు. అప్పలనాయుడు నివాసానికి వచ్చి శుభాకాంక్షలను తెలుగుదేశం జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తెలిపారు.

### నేటి నుంచి ఉపాధి వేతనదారులకు

# పెంచిన వేతనం అమలు

**- గరిష్టంగా 300 రూపాయలు పెంచిన కేంద్రం**

**- ఉపాధి పథకం ఏపీవో మండల గౌరీనాథ్ వెల్లడి**



**గరుగుబిల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీ య గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కేం ద్ర ప్రభుత్వం పెంచిన గరిష్ట వేతనం 300 రూపాయలు నేటి నుంచి అమ ల్లోకి రానుంది. అయితే గడిచిన ఆర్థిక సంవత్సరంలో గరిష్ట వేతనం 272 రూపాయలుగా అమ లు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి మొదలయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి 300 రూపా యలు గరిష్ట వేతనంను నిర్ణ యిస్తూ జీవో జారీ చేశారు. వ్యవసా య పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం పనులుకు వెళు తుంటారు. ఉపాధి హామీ పథకము ద్వారా ఒక్కొక్క కుటుం బము ఏడాదికి గరిష్టము గా వంద రోజులు పాటు పనులు చేసుకునే వెసులు బాటు ఉన్న నేప థ్యంలో కేంద్రం ఈతాజా పెంపు నిర్ణయం పట్ల వేతనదారులు అదనపు లబ్ది పొందే అవకాశం ఉంది. అదేవిధంగా మండలంలో దాదాపు పది వేల ఏడు వందల జాబ్ కార్డులు ఉన్నా యని మండల ఉపాధి హామీప థకం ఏపీఓ మండల గౌరీనాథ్ తెలిపారు. ప్రస్తుత సీజన్ లో ఉపాధి హా మీ పథకం పనుల్లో మండల పరిధిలోని ఆయా గ్రామ పంచా యతీల నుంచి దాదాపు తొమ్మిది వేల నుంచి పది వేల మంది వరకు వేతన దారు లు పనుల్లో పాల్గొనే అవకాశం ఉందని ఏపీవో గౌరీనాథ్ వెల్లడించారు.

# కొండతామరాపల్లిలో వైసిపిని వీడి తెదేపాలో చేరిక



**గంట్యాడ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం కొండతామరపల్లి గ్రామంలో మసవరపు ఎరుకునా యుడు అధ్యక్షితన జరిగిన సమావేశంలో గజపతినగరం ఉమ్మడి అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తామరాపల్లి లో వైకాపా కు చెందిన వళ్ళంశెట్టి శంకర్ రావు, వళ్ళంశెట్టి సత్తిబాబు, వళ్ళంశెట్టి గౌరీనాయుడు, అరిగి సునీల్, అరిగి ఈశ్వరరావు, కిలారి గంగరాజు, కర్రి అప్పలనాయుడు, గార సన్నిబాబు, పిట్టా సత్యం, పిట్టా సత్తిబాబు మరియు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ వైకాపా పాలనలో పేద, బడుగు, బలహీనవర్గాల వారికీ అన్యాయం జరిగిందన్నారు. సూదంత పథకాలు చూపించి సుత్తంత దోపిడీ చేసింది గత ప్రభుత్వం అని చెప్పారు, చెత్త కి కూడా పన్నులు వసూల్ చేసిన ఏకైక ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని చెప్పారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు మండల నాయకులు, క్లస్టర్ ఇన్ చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకీలు మరియు కాయకర్తలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

# మానవతా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మానవత విజయనగరం శాఖ ఆద్వర్యం లో ఈ రోజు జరిగిన నెలవారీ సమావేశం లో మానవత సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు సూర్యలక్ష్మి రాధిక రాణి లు అభిప్రాయాన్ని తెలియజేశారు టి ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ మార్చి నెలలో ఆరు మృత దేహాలను తరలించటానికి శాంతిరథం మరియు రెండు మృత దేహాలను సంరక్షించటానికి ఫ్రీజర్ బాక్స్ లని సమాజానికి అందించామని తెలిపారు కన్వీనియర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ ఈ సేవలు వినియోగించుకోవటానికి గాను 9490305567 సెల్ నంబర్ ను విడుదల చేసారు. ఈ సెల్ నెంబర్ ని సంప్రదించి శాంతి రథం మరియు ఫ్రీజర్ బాక్స్ లను వినియోగించు కోవొచ్చు అని తెలియజేశారు ట్రెజరర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి బృహత్కర కార్యక్రమానికి అందరూ సభ్యులు గా చేరి మరిన్ని సేవలు సమాజానికి అందజేయటానికి సహాయ పడాలని కోరారు ఒక సంవత్సర కాలానికి సభ్యత్వం కేవలం 600/- చెల్లించి సభ్యులు గా చేరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో చైర్మన్ కే ఆర్ కే రాజు సాగి శివాజీ రాజు నాగేశ్వర రావు సభ్యులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకులు పంపిణీ



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** డాక్టర్ పి వి జి రాజు శత జయంతి ఉత్సవాలలో భాగంగా క్షత్రియ పరిషత్ అద్వర్యం లో ప్రతి నెల ఒకటవ తేదీ నా చేపడుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు 11 వ నెల కార్యక్రమం గా లెప్రసి కాలనీలో 60 కుటుంబాల వారికి నిర్యావసర వస్తువులైన బియ్యం కందిపప్పు నూనె ఉల్లిపాయలు బంగళా దుంపలు ఉప్పు చింతపండు పచ్చి మిరపకాయలు సబ్బులు కొబ్బరినూనె మొదలైన వస్తువులు పరిషత్ అధ్యక్ష కార్యదర్శి లు ఎన్ ఎస్ ఎన్ రాజు మరియు పి సీతారామ రాజు చేతుల మీదుగా అందించారు ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభ లో గొట్టిముక్కల రామ రాజు మాట్లాడుతూ పీవీజీ వంటి మహనీయుల ఆశయ సాధనల కు చేస్తున్న కృషి లో భాగంగా ప్రతి నెలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు లెప్రసి కాలనీలో బ్రతుకుతున్న వాళ్ళని చూస్తే ఇంకా మనం సమాజానికి చేయవలసినది ఎంతో ఉంది అనిపిస్తుంది అని వారి జీవితాలు దుర్భరం గా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు జి ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ మే నెల రెండవ తేదీ పీజీవీ శత జయంతి వేడుకలు ఘనంగా జరపటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు లెప్రసి కాలని ప్రతినిధి దీప్తి మాట్లాడుతూ క్షత్రియ పరిషత్ సేవలని కొనియాడారు ఈ కార్యక్రమం లో రామ చంద్ర రాజు కృష్ణం రాజు పీ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి ఓటేయండి

### నాయకులు ఇంటింటికి ప్రచారం



**మందస, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజ కవర్గం మందస మండలం హంసరాలి గ్రామ పంచాయతీ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మని ఎమ్మెల్యేగా గెలిపించాలని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని మండల టీడీపీ అధ్యక్షులు భావన దుర్యోధన అన్నారు. ఈ కార్యక్రమంలో హంసరాలి గ్రామ కమిటీ అధ్యక్షుడు బురద పురుషోత్తం, క్లస్టర్ ఇంచార్జి తమిరి భాస్కరరావు, జి కె నాయుడు, రట్టి లింగరాజు, డొంకురు తిరుపతి,రాజాన మహేష్,దేబాసిస్ పండా, విజయ్ గౌడ, జగన్నాథం, నర్సింగి గౌడ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** లక్కవరపుకోట మండలం తలారి, ఖాసాపేట గ్రామాలలో ఆదివారం ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "తలారి,ఖాసాపేట గ్రామాలలో టీడీపీ హయాంలో చాలా అభివృద్ధి చేసామని,ఈ ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని, డిగ్రీ కాలేజీలు తెస్తాను, ఐటి కంపెనీలు తెస్తాను అన్నావ్ ఏమయ్యాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్ పై విమర్శలు గుప్పించారు ప్రాజెక్టులు అయితే ఊసేలేదు వచ్చేది మన టీడీపీ ప్రభుత్వమే.గెలిచేది నేనే. తెచ్చేది నేనేనని ఆమె తెలిపారు. మహిళ,రైతు,యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి ఏజెండా బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ (బాబు సూపర్ 6) మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరచడానికి, ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక "బాబు సూపర్ 6" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా,నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని ఆమె అన్నారు , ప్రతి ఒక్కరూ "బాబు సూపర్ 6" లోని పథకాలు అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించాలని,ఎస్.కోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఇంటింటికి తిరుగుతూ" బాబు సూపర్ 6" మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి



వివరించి,2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని,నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరడం జరిగింది. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ 6" పథకాలు:లోని ముఖ్యఅంశాలను వివరించారు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు. ప్రతి మహిళకి నెలకు రూ.1,500. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలగునవి ఉన్నాయని ఆమె తెలిపారు కార్యక్రమంలో ఎల్.కోట మండలంకి చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్నటువంటి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# తాండవ జలాశయంలో బోటు మునిగి మత్స్యకారుడు గల్లంతు

**గొలుగొండ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** తాండవ జలశయంలో బోటు మునిగి మత్స్యకారుడు గల్లంతయ్యాడు. గొలుగొండ మండలం పొగచెట్లపాలెం గ్రామానికి చెందిన జెన్ని పోతురాజు, గరగల అప్పారావులు కలిసి ఆదివారం రాత్రి చేపల వేటకై తాండవ జలశయంలోకి వెళ్లారు. తాండవ జలాశయం మధ్యలోకి వెళ్లిన సమయంలో బోటులోకి నీరు చేరడాన్ని వీరిరువురి గమనించారు. మరికొన్ని సేపట్లో బోటు మునిగిపోయే ప్రమాదం ఉందని గ్రహించిన ఇరువురు బోటులో నుంచి నీటిలోకి దూకి ప్రాణాలు రక్షించుకునేందుకు ప్రయత్నించారు. అలా నీటిలో దూకిన వారి జెన్నీ పోతురాజు కొంత దూరం ఈతకొట్టగా గరగల అప్పారావు నీటిలో మునిగిపోయినట్లుగా గ్రహించిన పోతురాజు చుట్టుపక్కల రిజర్వాయర్‌లో వేట సాగిస్తున్న ఇతర మత్స్యకారులకు వినబడేలా పెద్ద కేకలు వేయడంతో వేట కొనసాగిస్తున్న కొంత మంది తమ బోట్ల సాయంతో సంఘటన స్థలానికి చేరుకోగా పోతురాజును రక్షించగలిగారు. అయితే అప్పటికే అప్పారావు ఆచూకి తెలియకపోవడంతో వీరంతా ఒడ్డుకు చేరారు. ఈ సంఘటనలో పోతురాజు ప్రాణాలతో బయటపడగా గరగల అప్పారావు ఆచూకి లభ్యం కాలేదు. గొలుగొండ ఎస్సై కృష్ణారావు నేతృత్వంలో సోమవారం ఉదయం నుంచి అమ్మపేట, పొగచెట్లపాలెం, సాలికమల్లవరం గ్రామానికి చెందిన మత్స్యకారులు బోట్లతో తాండవ జలశయం అంతా గాలించినప్పటికీ నీటమునిగిన బోటు, గల్లంతైన అప్పారావు ఆచూకి తెలియరాలేదు. గల్లంతైన



అప్పారావుకు భార్య రామలక్ష్మితో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం పొగచెట్లపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తాండవ రిజర్వాయర్ ఒడ్డుకు చేరుకొని గల్లంతైన అప్పారావు భార్య, పిల్లలను, తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమరి, పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ల సంఘ కన్వీనర్ ఫణి శాంతారామ్, చోద్యం సొసైటీ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, తాండవ నీటి సంఘం అధ్యక్షులు రమణతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే జోగారావు తన ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. క్షేత్రస్థాయిలోని కార్యకర్తలని కలుపుకొని ,ఆయాలు పంచాయతీ పరిధిలో గల సర్పంచులను ఎంపీటీసీలను సమన్వయపరుస్తూ ముమ్మరంగా క్షేత్రస్థాయి నుంచి ప్రజల్లో ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఒకటికి రెండుసార్లు సుడిగాలి పర్యటన చేస్తూ, వీధి వీధుల్లో ,కాలనీ లో వార్డు ,వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి ....మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గం లో సంపూర్ణ అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించానని, తాను ప్రజలకు చేసిన మేలును చూసి, అలాగే రాష్ట్రంలో జగన్ సుపరిపాలన చూసి మరోసారి అవకాశం ఇచ్చి రాష్ట్రంలో జగన్ ఇంకోసారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరుతూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం వేకో జాముని వెంకంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి, ప్రతి ఇంటిని గుమ్మాన్ని ఎక్కుతూ రాష్ట్రంలో వైసిపి పనుల వల్ల జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఇంకొక్కసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇప్పటివరకు రాష్ట్ర ప్రజలు గుర్తురాని భాజపా, జనసేన ,తెలుగుదేశానికి ఇప్పుడే ప్రజలపై ప్రేమ పుట్టుకొచ్చిందని ,ఆ సవతి తల్లి ప్రేమ చూసి మోసపోవద్దని ప్రజలను



కోరారు. పార్టీ గుర్తు అయిన ఫ్యాన్ ను స్వయంగా ఎమ్మెల్యే తన భుజాలపై మూసుకుంటూ ఓటర్లను గుర్తును చూపిస్తూ ముందుకు సాగారు.ఈ పర్యటనలు ఆయనతోపాటు వెంకంపేట సర్పంచ్ కృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు తేల శివ నాయుడు ఎంపిటిసి జగన్నాథ రావు తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మంచినీటి బోర్లకుమరమ్మతులు..



**వంగర, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని సోమవారం నాడు మంచినీటి బోర్లకు మరమ్మతులు చేశారు. వంగర ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఇన్చార్జి ఆర్ డబ్ల్యు ఎస్ జెఇ శ్రీచరణ్ వేసవిని దృష్ట్యా మండలంలో పాడైన బోర్లు కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు బోరు మెకానిక్ లకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో సోమవారం నాడు కొప్పర, కే సి హెచ్ పల్లి గ్రామాల్లో మంచినీటి బోర్లు కు, గ్రామ పంచాయతీల్లో బోర్లుకు మరమ్మతులు చేపట్టారు. బోర్లు మరమ్మ తులను ముగ్గురు బోరు మెకానిక్‌లు రామకృష్ణ,కృపారావు, తదితరులు మరమ్మ తులు చేపట్టారు. ఇంకనూ గ్రామాల్లో ఉన్నటువంటి బోర్లకు మరమ్మతులు చేపించి ఈ మండు వేసవిలో మంచినీటికి కోసం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ పొదుపు పర్యావరణ రక్షణపై ర్యాలీ




**లక్కవరపుకోట, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవిపేట గ్రామ సమీపం లో గల జ్యోతిబాపులే బి సి బాలికల పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ అధ్వర్యం లో విద్యుత్ పొదుపు పర్యావరణ రక్షణపై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సాంప్రదాయ ఇంధన వనురుల వినియోగం విద్యుత్ పొదుపు పై విద్యార్థులకు పలు పోటీలు నిర్వాహించి గెలుపొందిన వారికీ బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు



**గొలుగొండ, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మండలంలోని కొంకసింగి గ్రామానికి చెందిన ఎనిమిది మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వైసీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మాకవరపాలెం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జెడ్.గంగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కచ్చల స్వామి నాయుడు గత నెల 20న మృతి చెందారు. ఈ మేరకు సోమవారం స్వామినాయుడు పెద్దకర్మ కార్యక్రమమునకు హాజరైన జెడ్.గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ చేతుల మీదగా 5000 రూపాయలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దుంగల నారాయణరావు బూత్ కన్వీనర్ పైల శ్రీను పాల్గొన్నారు.